Telanganasamajam.com

# తెలంగాణ సమాజం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్: ఎడిటర్ : పి. రమేష్ సంపుటి : 02 సంచిక : 246 26 శనివారం, అక్టోబర్ 2024 పేజీలు :08 వెల: రూ. 3.00

## మూసీ పునరుజ్జీవం..బాపూ ఘాట్

# అభివృద్ధి

### హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### వీటిని అడ్డుకోవాలని చూస్తున్న బిఆర్ఎస్, బిజెపి సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు

**హైదరాబాద్,అక్టోబర్25(తెలంగాణ సమాజం):** మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోంది. కానీ గాంధీ వారసులుగా అంతర్జాతీయ స్థాయిలో బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతాం. కానీ బీజేపీ, బీఆర్ఎస్ వీటిని ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సదరన్ రైజింగ్ సమ్మిట్ లో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. గాంధీ ఐడియాలజీ కేంద్రం గా బాపూ ఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా నగరంలోని బాపూ ఘాట్ ను అభివృద్ధి చేస్తాం. 2దేశం మొత్తం మాట్లాడుకుంటున్న సర్దార్ పటేల్ విగ్రహం తరహాలో హైదరాబాద్ లోని బాపూ ఘాట్‌లో మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అన్నారు. తెలంగాణలో ఫాంహౌస్ పాలిటిక్స్ చేస్తున్నారని, దేశంలో ఎక్కడైనా ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా ఉన్నారా..అని ప్రశ్నించారు.


మిగతా 2 లో

## పొంగులేటి బాంబుల వ్యాఖ్యలపై కెటిఆర్ స్పందన


మిగతా 2 లో

### ఎలాంటి బాంబులకైనా భయపడేది లేదని వ్యాఖ్య

**రాజన్నసిరిసిల్ల,అక్టోబర్25(తెలంగాణ సమాజం):** దీపావళికి ముందే బాంబులు పేలుతాయన్న మంత్రి పొంగులేటి వయాఖ్యలపై స్పందించిన కేటీఆర్.. ఎవ్వరూ దీనికి భయపడరని అన్నారు. అయన పై జరిగిన ఈడి రైట్స్ కావచ్చని ఎద్దేవా చేశారు. లేదా సిఎ రేవంత్ రెడ్డి బావమర్దికి సంబంధించిన కేసులు కావన్నారు. ఎం చేస్తారో చేసుకోండని చెప్పారు. ఈ చిట్టి నాయుడు ఏం చేస్తాడని, చిల్లర కేసు పెట్టి జైలుకి పంపిస్తారు కావచ్చు అంతే అన్నారు. నిజమైన బాంబులకే భయపడలేదు, గీ సుతిల్ బాంబులకు భయపడతానా అని చెప్పారు. జగిత్యాల ఎంఎల్ఏ సంజయ్‌పై ఫైయ్యారు. ఆయనో రాజకీయ వ్యభిచారని విమర్శించారు. జగిత్యాలలో కాంగ్రెస్ నాయకులే ఒకరినొకరు చంపుకుంటున్నారని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన నేతల అరెస్టులు తప్పవని, త్వరలోనే బాంబులు పేలతాయంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన కౌంటర్ ఇచ్చారు. ఎలాంటి బాంబులకు భయపడేది లేదని తేల్చిచెప్పారు. చంద్రబాబు, వైఎస్ఆర్ వంటి వారితోనే పోరాటం చేశామని.. మీరో లెక్కా అంటూ విరుచుకుపడ్డారు. పొంగులేటి బాంబులు తుస్సే అంటూ మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. ఏం పీక్కుంటారో పీక్కోండి.. నీ బాంబులకు భయపడలేదు.

## కెటిఆర్‌కు జైలు

# భయం పట్టుకుంది

### పదేళ్ల అక్రమాల భయం కనిపిస్తోంది

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శలు

**హైదరాబాద్,అక్టోబర్25 (తెలంగాణ సమాజం):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ అధ్యక్షుడు కేటీఆర్‌కు జైలు భయం పట్టుకుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. జైలుకు పోవాల్సి వస్తుందన్న టెన్షన్‌లో ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తరచూ జైలుకు వెళ్లడానికి సిద్ధమని అంటున్నారని అన్నారు. పదేళ్లలో చేసిన అక్రమాలు బయటకు వస్తాయన్న భయం ఆయనలో కనిపిస్తోంది. మేం ఏం చేయగలమో రెండు ఎన్నికల్లో చేసి చూపించాం. నాలుగు రోజులు ఓపిక పడితే ఇంకా ఏం చేస్తామో మీకే తెలుస్తుంది.


మిగతా 2 లో

## సుందరీకరణకు ఓకే...

# ఇల్ల కూల్చివేతలకు నో

**పేదల ఇళ్ల జోలికి వస్తే ఖబర్దార్ మూసీ సుందరీకరణ పేరుతో**

**స్కామ్ సుందరీకరణతో డబ్బులు దండుకునే యత్నం బిఆర్ఎస్**


**బాటలోనే రేవంత్ సర్కార్ రాబర్ట్ వాద్రాకు ప్రాజెక్ట్ కట్టబెట్టే యత్నం**

**మూసీ బాధితులకు మద్దతుగా ధర్నాలో బిజెపి నేతల విమర్శలు**

**హైదరాబాద్,అక్టోబర్25(తెలంగాణ సమాజం):** మూసీ సుందరీకరణకుతాము వ్యతిరేకం కాదని,మూసీ పరివాహకంలో పేదలను తరిమివేయడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని బిజెపి స్పష్టం చేసింది. పేదలకు అన్యాయం జరగకుండా మూసీ సుందరీకరణ చేపడితే తాము కరసేవ కూడా చేస్తామని స్పష్టం చేసింది.


మిగతా 2 లో

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టులో విచారణ


మిగతా 2 లో

### తదుపరి విచారణ నవంబర్ 4కు వాయిదా

**హైదరాబాద్,అక్టోబర్25(తెలంగాణ సమాజం):** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిల్‌ను దాఖలు చేశారు. పార్టీ పర్సన్‌గా వాదనలను కేఏ పాల్ వినిపించారు. కేఏ పాల్ వాదనలు విన్న తర్వాత ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 4వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.

## ఉక్కు నరాలతో తయారైన నేత కెసిఆర్

### బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ నంబదర్ వన్ సదరన్ రైజ్ సమ్మిట్‌లో కెటిఆం

**హైదరాబాద్,అక్టోబర్25(తెలంగాణ సమాజం):** తమ అధినేత కేసీఆర్ ఉక్కు నరాలతో తయారైన నాయకుడు అని, ఆయన ఎలాంటి పరిస్థితుల్లోనే చెక్కు చెదరని మనిషి అని భారతీయ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు అన్నారు. 2028లో మళ్లీ అధికారంలోకి వచ్చేది తామేనని కేటీఆర్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన సదరన్ రైజ్ సమ్మిట్ 2024 కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ పదేండ్ల పాలనలో తెలంగాణను నంబర్ 1గా నిలిపామని ఆయన తెలిపారు. దేశ చరిత్రలోనే ఎరగని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, ప్రభుత్వ ఉద్యోగులకు 73 శాతం జీతాలు పెంచామని ఆయన వెల్లడించారు. బీఆర్ ఎస్ తెలంగాణ ప్రజల పార్టీ అని కేటీఆర్ పునరుద్ఘాటించిన ఆయన తెలంగాణ ప్రజలకు బీఆర్ ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీలకు ప్రతి ఎన్నిక ఓ పరీక్ష అని, ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని కేటీఆర్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ 1.8 శాతం ఓట్ల తేడాతోనే గెలిచిందని ఆయన చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాల నుంచి ప్రజలను కాపాడుతామని కేటీఆర్ హామీ ఇచ్చారు.



## మూసీ ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీలు డ్రామాలు

### రేంవత్, బండిలవి పొలిటికల్ డ్రామాలన్న సతీశ్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్25(తెలంగాణ సమాజం):** మూసీ ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీలు డ్రామాలు ఆడుతున్నాయని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీశ్‌రెడ్డి విమర్శించారు. ఆర్(రేవంత్), ఎస్(సంజయ్) బ్రదర్స్ పొలిటికల్ డ్రామా ఆడుతున్నారని అన్నారు. ధర్నాల పేరుతో పబ్లిసిటీ చేసుకుంటున్నారని మండిపడ్డారు. బీజేపీ నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఉన్నారని.. నిజంగానే మూసీ పరివాహక ప్రజలకు అండగా ఉండాలనే ఉద్దేశం ఉంటే.. ఆ ప్రాజెక్టును ఆపొచ్చు కదా అని ప్రశ్నించారు.


మిగతా 2 లో

తెలంగాణ సమాజం

# సంపాదకీయం

## సమగ్ర వ్యవసాయ విధానమే శరణ్యం !

ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడం వదిలేసి కేవలం ఉచిత పథకాలతో వారిని బుట్టలో వేసుకునే ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. సమగ్ర వ్యవసాయ విధానాలు రూపొందించడంలో పాలకులు ఎప్పటి కప్పుడు విఫలం అవుతూనే ఉన్నారు. ఇలా ఎన్నాళ్లు చేసిన ప్రయోజనం శూన్యమని తేలింది. రైతుబంధు, రైతు రుణమాఫీ అన్నది కేవలంతాతా÷–కాలిక లేపనం తప్ప మరోటి కాదు. ఇలా చేస్తూ పోతే ఖజానా గుల్లవ్వడం తప్ప రైతులు బాగు పడరు. అలా బాగుపడివుంటే ఈ పాటికి రాజులయ్యేవారు. అలా కాకుండా నిపుణులతో చర్చించి వారి సమస్యలను ఎజెండా చేసుకుని ముందుకు సాగాలి. నిజానికి రైతులకు కావాల్సింది ఇలాంటి తాయిలాలు కావని గుర్తించాలి. ముందుగా సాగునీట సమస్యను పరిష్కరించాలి. నీరు అందుబాటులో లేకుంటే కమ్యూనిటీ బోర్ల ద్వారా నీటిని అందించాలి. చెరువులు, కుంటలను బాగు చేయాలి. కాలువలను మరమ్మత్తులు చేయాలి. నదుల నుంచి నీరు చెరువల్లోకి వచ్చేలా చేయాలి. చిన్ననీటి వనరులను అభివృద్ధి చేయాలి. ఇకపోతే ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. ఏ పంటలు వేయాలో..ఏ భూమిలో ఏ పంటలు పండిస్తే మంచిదో ముందే తెలియచేయాలి. రైతులను కమిటీలుగా ఏర్పాటు చేసి వారు సమిష్టి వ్యవసాయం దిశగా అడుగులు వేసేలా చేయాలి. వారు వేసే పంటలను సకాలంలో మద్దతు ధరలు చెల్లించి కొనుగోలు చేయాలి. లేదా అందుకు తగ్గట్లుగా మార్కెట్‌ను కల్పించాలి. పంటలకు అవసరమైన రుణాలను తక్కువ వడ్డీలకు లేదా వడ్‌ఈలేని రుణాలను అందించాలి. ఉచిత కరెంట్‌ను కూడా అవసరమైన మేరకు మాత్రమే వినియోగించేలా నియంత్రణ చేయాలి. ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపోయిన పంటలకు వెంటనే పరిహారం అందించేలా బీమా సదుపాయం కల్పించాలి. ఇవన్నీచేయడం ద్వారా రైతులను ఆదుకోవచ్చు. అభివృద్ధి చేయవచ్చు. ఇప్పుడు వ్యవసాయానికి చేస్తున్న ఖర్చులను విభజిస్తే ఇవన్నీ సాకారం అవుతాయి. అలాగే పంటలు పండించే రైతులకు దీని ద్వారా నేరుగా మేలు జరుగుతుంది. పంటలు వేయని, పండిచని రైతులకు ఇవన్నీ వర్తించకుండా చూడాలి. నిజమైన రైతులకు ప్రయోజాలను కల్పించిన వారం అవుతాం. కానీ ఓటు బ్యాంక్‌కు అలవాటు పడ్డ పాలకులు, ఎంతసేపు రైతుబంధు, రుణమాఫీ అంటూ గోల చేస్తున్నారు. ఉచితవిద్యుత్, రైతుబంధు ద్వారా పంట పెట్టుబడి, సాగునీటి సౌకర్యాలు కల్పిస్తున్నా రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. పంటల కోసం తెగ అప్పులు చేసి, ఆ తరవాత తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో ఆత్మహత్యకు పాల్పడిన ఒక్కో రైతుకు సగటున రూ.3 నుంచి రూ. నాలుగున్నర లక్షల అప్పు, 5 ఎకరాల్లోపు భూములు ఉన్నట్లు గుర్తించారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల్లో 92శాతం మంది కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్‌బీమా యోజనలో చేరలేదని తెలుస్తోంది. 47శాతం మంది రైతులు ఆత్మహత్యలు అప్పుల వల్లనే చేసుకుంటున్నట్లు ఎన్‌ఐఆర్‌డీపీఆర్ గుర్తించింది. రైతుల ఆదాయం తగ్గిపోయిందని, వేలల్లో ఆదాయం ఉంటే లక్షల్లో అప్పులు ఉండడం వల్లనే ఒత్తిడిలు భరించలేక అప్పుల పాలవుతున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడి భరించలేక ఆత్మహత్యలు జరుగు తున్నట్లు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ గుర్తించింది. నవంబర్, ఏప్రిల్, మే నెలల్లో ఆత్మహత్యలు జరుగుతున్నాయి. రుణ మాఫీలు సరిగా జరగకపోవడం, దీనిపై సరైన నిర్ణయం లేకపోవడం వల్ల రైతుల్లో తీవ్రమైన అసంతృప్తి, ఆందోళన నెలకొంటుంది. దీనికి తోడు జిల్లాల్లో కౌలు రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. కౌలు రైతుల్లో సగం మంది అప్పులపాలై ఆందోళన చెందుతున్నారు. వీరికి కనీసం రైతుబంధు లాంటి స్కీములు కూడా అమలు చేయకపోవడం వల్ల వారు అసంతృప్తితో ఉన్నారు. సాగుభూమి ఎప్పటికప్పుడు

తగ్గిపోవడం, కమతాలు చిన్నవిగా ఉండడం, వ్యవసాయంపై ప్రభావం చూపుతున్నట్లు స్పష్టమవుతోంది. సాగు చేస్తున్న పంటలకు ఆశించిన ధరలు రాకపోవడం వల్ల రైతులకు ఇబ్బందులు ఎదురవు తున్నాయి. రైతుల అవసరాల మేరకు బ్యాంకులు రుణాలు అందించడం లేదు. దీంతో వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. తీరా అప్పులు తీర్చలేక వారు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వ రుణమాఫీ పథకం అమలు చేస్తున్నప్పటికీ విడతల వారీగా బ్యాంకుల్లో జమ చేయడం వల్ల పెద్దగా ప్రయోజనం ఉండడం లేదు. 55 నుంచి 60 శాతం మంది రైతులు బ్యాంకుల నిబంధనలు భరించలేక ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అత్యధిక వడ్డీలు చెల్లించి అప్పులను తీసుకుంటున్న దాఖలాలున్నాయి. ఇకపోతే ధాన్యం కొనుగోళ్లు ఒక ఎత్తయితే తడిసిన ధాన్యం కొనడం మరో ఎత్తు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యంతో రైతులు లబోదిబోమంటున్నా..పాలకులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ధాన్యం తడవడంతో పాటు పంటలు చాలావరకు నీటమునుగుతున్నాయి. వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం సకాలంలో రంగంలోకి దిగడంలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏటా తడిసిన ధాన్యంతో రైతులు లబోదిబో మంటున్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లు చేయాలని రైతులు ఆందోళన చెందుతున్నా ఆదుకునే వారు,సమాధానం చెప్పడం లేదు. ధాన్యం కొనుగోళ్లలో శ్రద్ధ చూపని పాలకులు కిలో రూపాయి బియ్యం విషయంలో ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం అందచేస్తున్న కిలో రూపాయి బియ్యం పథకం పక్కదారి పడుతోంది. రూపాయికి కొత్తిమీర కూడా లభించని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాన్నికొనసాగించడం ఆర్థిక భారం తప్ప మరోటి కాదు. ఆర్థిక మందగమనం నేపథ్యంలో అనేక పథకాలను సమీక్షించాల్సి ఉంది. నిరుపేదలకు ఉచిత పథకాలపై సమీక్షించకుంటే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థికమాంద్యం కూడా తీవ్ర ప్రభావం చూపగలదు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా పథకాలతో దుబారా చేస్తున్న పథకాలకు చరమగీతం పలకలి. నిజానికి ఈ డబ్బులతో రైతుల వద్ద ఉన్న ధాన్యం కొంటే కొంత ఊరట కలిగేది. ధాన్యం కొనడం వల్ల ఎంత ఖర్చవుతుందో అంత లెక్క కట్టి ఆ మేరకు బియ్యం పథకం ధరలను పెంచాలి. ప్రజల డబ్బులకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు తమకు అనుగుణంగా, ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను కొనసాగించడం సరికాదు. ఈ క్రమంలో సమగ్రవ్యవసాయ విధానంపై కసరత్తు చేయాలి. వ్యవసాయరంగ నిపుణులను, అనుభవమున్న రైతులను సమీకరించి సమగ్రంగా చర్చించాలి. అప్పుడే వ్యవసాయాన్ని పండగ చేయవచ్చు.

# మూసీ పునరుజ్జీవం..బాపూ ఘాట్ అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్యాలెస్ పాలిటిక్స్ చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అధికారం కోల్పోయినా కేసీఆర్ ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా ప్రజల తరఫున గొంతుక అసెంబ్లీలో వినిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంపై మాజీ సీఎం కేసీఆర్ కు నమ్మకం ఉందా..? అని ప్రశ్నించారు.కేసీఆర్ తనని తాను ఓ జమీందార్ గా భావిస్తున్నారు. ఇలాంటి వారిని ప్రజలు ఎక్కువ రోజులు సహించరని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీకి, మాజీ సీఎం కేసీఆర్‌కి తాను ఒకటే మాట చెబుతున్నానని.. నిజంగానే అభివృద్ధి జరగాలని భావిస్తే తనతో మాట్లాడాలన్నారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని రాజకీయాలు చేయాలని, దాంతో అభివృద్ధికి ఏ ఆటంకాలు ఉండవన్నారు. తెలంగాణలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రం వ్యతిరేకిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

# పొంగులేటి బాంబుల వ్యాఖ్యలపై కెటిఆర్ స్పందన

మొదటి పేజీ తరువాయి

కేసులకు భయపడేది లేదు. మేం ఒరిజినల్ బాంబులకే భయపడలేదు. దొంగ కేసులు పెడితే పెట్టుకో. నీ ఈడీ కేసులు, మోడీ కాళ్ళు మొక్కిన బాంబుల గురించి చెప్పు. చంద్రబాబు, వైస్సార్‌తోనే కొట్లాడినం.. ఈ చిట్టి నాయుడు ఓ లెక్కనా. అడ్డమైన కేసులు పెట్టి జైలుకు పంపితే పంపు.. ఆర్ఆర్ టాక్స్‌లపై మేం వచ్చాక లెక్క తెలుస్తాం. సీఎం రేవంత్ బామ్మర్ది, పొంగులేటి బాగోతాలు అన్నీ బయటకు తీస్తాం. చావుకు మేం భయపడం అంటూ కేటీఆర్ స్పష్టం చేశారు. శుక్రవారం సిరిసిల్లలో ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ బహిరంగ విచారణకు ఎమ్మెల్యే కేటీఆర్, ఎమ్మెల్సీ ఎల్. రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. సియోల్ పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన నేతలు అరెస్ట్ అవడం పక్కా అని తెలిపారు. గత సర్కారులో కీలక నేతలను నవంబరు 1 నుంచి 8 వరకు అందరినీ అరెస్టు చేస్తామని ప్రకటించారు. త్వరలోనే బాంబులు పేలతాయన్నారు. గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన ప్రముఖులకు సంబంధించిన ఫైళ్లు సిద్ధం అయ్యాయన్నారు. కుంభకోణాల్లో ఏదో ఒకటి దీపావళిలోపే టపాసులా పేలుతుందన్నారు. ఈనెల 26 లోపే కొన్ని బాంబులు పడతాయని మీడియా ప్రతినిధులతో చెప్పారు. అన్నింటికీ పక్కా ఆధారాలున్నాయని, ఎవరినీ వదిలిపెట్టబోమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# సుందరీకరణకు ఓకే...

# ఇల్లు కూల్చివేతలకు నో

మొదటి పేజీ తరువాయి

మూసీ పేదలకు మద్దతుగా ఇందిరాపార్క్ వద్ద బిజెపి చేపట్టిన ధర్నాలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటెల రాజేందర్, మహేశ్వర్ రెడ్డి తదితరులు మాట్లాడారు. మూసీ ప్రాజెక్ట్‌కు లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్న వారు మూడు నెలల పాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటే ప్రాజెక్టును విరమించుకుంటానంటూ ముఖ్యమంత్రి రేవంత్ చేసిన సవాల్‌ను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం.. మూసీ పరివాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజల కోసం వారి ఇళ్లలో నివాసం ఉండేందుకు మేము సిద్ధం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 10 నెలలు పూర్తి కావస్తోందని.. నిరుపేదలకు ఇచ్చేందుకు ఏ ఇంటికి రేవంత్ సర్కార్ శంకుస్థాపన చేయలేదని, భూమి పూజ చేయలేదని విమర్శించారు. కొత్తగా ఇవ్వకపోగా ఏండ్లుగా నివసిస్తున్న నిరుపేదల ఇండ్లను కూలుస్తోందని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని.. ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలను గారడీలుగా మార్చి మసిపూసి మారేడుకాయ చేశారన్నారు. ప్రజలను సోనియా, రాహుల్, రేవంత్ మభ్యపెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వాళ్ళు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేశారని.. ప్రజల ఇండ్లకు మార్కింగ్ వేసి ప్రజలను భయపెట్టారని తెలిపారు. కేసీఆర్ దారిలోనే రేవంత్ వెళు తున్నారని ఆరోపించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని.. కానీ పేదల ఇండ్లను కూలిస్తే మాత్రం ఊరుకోబోమని హెచ్చరించారు. మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ సుందరీకరణ చేసుకోవాలన్నారు. మూసీ బాధితులు ఎవరైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్‌కు మూసీ పక్కన ఉండలేక పోతున్నామని చెప్పారా.. మా ఇండ్లు కూల్చమన్నారా. రేవంత్‌కు కలపడినట్టు ఉంది. అయితే ఆ కల లక్షన్నర కోట్లపైన అయి ఉండొచ్చు.. కానీ పేద ప్రజలకు మంచి చేయాలనేది మాత్రం కాదు అంటూ వ్యాఖ్యలు చేశారు. మూసీ బాధితులకు అండగా బీజేపీ ఉంటుందని స్పష్టం చేశారు. వారికోసం అవసరమైతే చంచల్ గూడ జైలుకు అయినా, చర్లపల్లి జైలుకు అయినా వెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రేవంత్ పోలీసులతో వస్తాడా? ఎలా వస్తాడో కానీ బస్తీల్లోకి రావాలి. ఆయన్ను ప్రజలు ఏమనకుండా మేము రక్షణగా ఉంటాం.. సెక్యూరిటీ విషయంలో ఆయనకు చింత అక్కర్లేదు. డ్రైనేజీ సిస్టం లేకుండా మూసీ సుందరీకరణ ఎలా సాధ్యం. రేవంత్‌కు పేదలకు కనీస సౌకర్యాలు అందించడం ముఖ్యమా.. మూసీ సుందరీకరణ అవసరమో తేల్చుకోవాలి. వాస్తవానికి మాకు రెండూ ముఖ్యమే.. కానీ ముందు పేదలకు మౌలిక సదుపాయాలు కల్పించి తర్వాత సుందరీకరణ చేసేవాళ్ళం. కాంగ్రెస్ ప్రభుత్వానికి దిశ, దశ లేదు. ఎలా ఆర్థిక వనరులు సమకూర్చుకుంటారో కూడా తెలియడం లేదు. ఒక బస్తీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాష్టికానికి ఓ వ్యక్తి గుండెపోటుతో చనిపోయారని తెలిసింది. మూసీ పరివాహక ప్రాంత ప్రజలు ఆవేదన చెందకండి.. మీకు అండగా బీజేపీ ఉంటుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. మూసీప్రాజెక్ట్ అంతా రాబర్ట్ వాద్రా కోసమే అని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు, ఈ ప్రాజెక్ట్ చేపడుతున్నారని అన్నారు. రాబర్ట్ వాద్రా ఇటీవల హైదరాబాద్ వచ్చి గుడిని దర్శించారని అంటున్నారని, అసలు విషయం మూసీ ప్రాజెక్ట్ కోసమేనని అన్నారు. మొన్నటి వరకు హైడ్రా జరిగింది.. ఆ బాధితుల్లో జేసీబీ, బుల్డోజర్లు అనే భయం కనిపించాయి. ఇప్పుడు మూసీ బాధితులను చూస్తుంటే వారిలో బీజేపీ ఉందనే భరోసా కనిపిస్తోంది. కాంగ్రెస్ విధానాలపై ప్రజలకు అండగా ఉండి బరా బర్ కొట్లాడుతాం అని బండి సంజయ్ స్పష్టం చేశారు. మూసీ ఒకప్పుడు మంచినీళ్లు అందించిందని.. ఇప్పుడు విషం కక్కుతోందన్నారు. నేను పాదయాత్ర చేసినప్పుడు కళ్లారా చూశా. మూసీ సర్వ నాశనం కావడానికి కారణం కాంగ్రెస్. పరిశ్రమలకు అడ్డగోలుగా పెట్టుకోవాలని చెప్పి అనుమతి ఇచ్చింది వారు కాదా. మొన్న రేవంత్ లండన్ పోయి ఒక నది చూశాడు.. అది చూసే లక్షన్నర కోట్లు అన్నాడు. నిన్న సియోల్‌కు నేతలను పంపాడు.. వాళ్ళు ఎంత చెప్తారో మరి. రేవంత్.. ముందు మంత్రులను మూసీ పరివాహక ప్రాంతాల్లో తిరగమను. అలా వెళ్తే ప్రజలు వాళ్ళను గంప కింద కుమ్ముతారనే భయం రేవంత్‌కు ఉంది. రేవంత్ మొన్న మూసీ సుందరీకరణ అని ఒకసారి అంటాడు.. పునరుజ్జీవనం అని ఒకసారి అంటాడు.. ఏంటో ఆయనకే క్లారిటీ లేదు. లక్షన్నర ఖర్చు అన్నాడు.. మళ్ళీ నేను అనలేదు అంటున్నాడు. మూసీ ప్రక్షాళన పేదల కోసం కాదు.. ఇదంతా కాంగ్రెస్ అధినాయకురాలు సోనియా అల్లుడి కోసమే. బీఆర్ఎస్ నేతలకు దీనిపై మాట్లాడే హక్కు లేదు.. వారిది నోరా.. మోరా అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆరు గ్యారెంటీలను డైవర్ట్ చేసేందుకే హైడ్రా, మూసీ అంటూ డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఒక డ్రామా కంపెనీ అని.. ఆ పార్టీలో ఎవరికీ వారు సీఎంలంటూ సెటైర్ విసిరారు. సబర్మతి ఖర్చు రూ.7 వేల కోట్లు అని, నమామి గంగ ఖర్చు రూ.40 వేల కోట్లు అయితే మూసీకి లక్షన్నర కోట్లా అని ప్రశ్నించారు. ఒక్క కిలోమీటర్‌కు 2 వేల కోట్లా అని నిలదీశారు. ఇంతకంటే కాస్ట్‌లీ ప్రాజెక్టు.. కాస్ట్ లీ స్కామ్ ప్రపంచంలో లేదన్నారు. దోషులు ప్రజలు కాదు.. అక్రమంగా కూల్చుతున్న ప్రభుత్వమే దోషి అని అన్నారు. మాకు కేసులు, లాఠీలు కొత్త కాదు. ఎన్ని జైళ్లు కట్టుకుంటావో కట్టుకో రేవంత్.. మేము కొట్లాడేందుకు సిద్ధం. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు రోడ్లపై తిరగకుండా చేస్తాం. మీ అల్లుడికి పైసలు కావాలంటే కాంగ్రెస్ నేతలు దోచుకున్న వాటిలో నుంచి ఇవ్వండి.. పేదల వద్ద నుంచి లాక్కుంటామంటే ఊరుకోం అంటూ బండి సంజయ్ హెచ్చరించారు. రేవంత్ లంకె బిందెలు ఖాళీగా ఉన్నాయని చెప్పావు కదా.. ఆ లంకె బిందెలు మూసీలో ఉన్నాయా? అంటూ బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. బీజేపీ మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలోనే ఆ ఇండ్లకు అనుమతి ఇచ్చారని.. ఇప్పుడు ఎలా అక్రమమయ్యాయో రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మూసీ సుందరీకరణను ఏటీఎంలాగా మార్చుకోవాలనుకుంటున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమీషన్లు, అక్రమ సంపాదన కోసం పేదల ఇండ్లను కూలిస్తే ఉరుకోబోమన్నారు. మాకు లండన్, సియోల్ అక్కర్లేదు.. మాకు మా హైదరాబాద్ లాగానే ఉంచండి చాలు. గతంలో కేసీఆర్ ఇస్తాంబుల్ లాగా మారుస్తామని చెప్పారు. ఇప్పుడు మీరు లండన్, సియోల్ అంటున్నారు. రేవంత్ సర్కార్‌కు పేదల భూములే కనిపిస్తున్నాయా? ఎంఐఎం నేతలవి కనిపించడం లేదా. పేదలవి కూల్చి.. ఎంఐఎం నేతలవి ఎందుకు కూల్చడం లేదు. డీపీఆర్.. లేకుండా ఎలా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు.. ఎలా కూలుస్తున్నారు. పేదల ఇండ్లు కూలిస్తే ఊరుకునేది లేదని ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

# కెటిఆర్‌కు జైలు భయం పట్టుకుంది

మొదటి పేజీ తరువాయి

.పార్టీ మారిన వారు వ్యభిచారులు అయితే ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలను మంత్రులు చేసిన వారిని ఏమనాలి? పదేళ్లలో 60 మందికి పైగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను చేర్చుకున్న మీ తండ్రికి ఏం పేరు పెట్టాలో మీరే చెప్పండి. అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన మిమ్మల్ని ఎన్ని రాళ్లతో కొట్టాలి. కేటీఆర్.. ఎందుకు ఆనాడు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను చేర్చుకున్నావ్. సిరిసిల్లలో అన్నిపార్టీల నుంచి పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థులను భారాసలో చేర్చుకున్నావు. మీరు ఎన్ని చెప్పినా.. తెలంగాణ ప్రజలు మిమ్మల్ని పట్టించుకోరు' అని ఆది శ్రీనివాస్ అన్నారు.

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హత్యాచారులపై హైకోర్టులో మరో పిల్ దాఖలైంది. ఈ పిల్‌ను కూడా కేఏ పాల్ దాఖలు చేశారు. కేఏ పాల్ వాదనలను వినిపించారు. వాదనలు విన్న అనంతరం తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ నవంబర్ 4వ తేదీకు హైకోర్టు వాయిదా వేసింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్ట్ విచారణ చేసింది. బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు ప్రకటించాలని కోరుతూ కూకట్?పల్లి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానం ఈరోజు విచారణ చేసింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్ గౌడ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పులున్నా పరిగణలోకి తీసుకోవడంలేదన్నారు. పిటీషనర్ల తరఫు న్యాయవాదులు. దీనిపై ఇవాళ హైకోర్టులో విచారణ జరిగింది. కాగా బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై జులై 3న హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది. ఎమ్మెల్యేలు బీఆర్ఎస్?ను వీడి కాంగ్రెస్?లో చేరారని.. వారిని అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ కూకట్?పల్లి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, హుజూరాబాద్? శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డిలు కొద్ది రోజుల క్రితం వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# మూసీ ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీలు డ్రామాలు

మొదటి పేజీ తరువాయి


మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు కావాల్సిన అనుమతులు ఇవ్వాల్సింది కేంద్ర ప్రభుత్వమే కదా అని వై.సతీశ్ రెడ్డి అన్నారు. ప్రపంచ బ్యాంకు నుంచి రావాల్సిన లోన్‌కు కూడా అనుమతి ఇవ్వాల్సింది కేంద్రమే అని తెలిపారు. అలాంటప్పుడు ఇద్దరు కేంద్రమంత్రులు ప్రధాని మోదీ దగ్గర, ఆర్థిక మంత్రి దగ్గర కూర్చుని.. ప్రపంచబ్యాంకు లోన్‌నుఅడ్డుకోవచ్చని.. అప్పుడు మూసీ ప్రాజెక్టు ఆగుతుందని వివరించారు. ఈ ప్రాజెక్టును ఆపడం ద్వారా లక్షకు పైగా కుటుంబాల బతుకులు రోడ్డున పడకుండా ఉంటాయని అన్నారు. కానీ ఇవన్నీ పక్కన పెట్టేసి.. కేవలం పబ్లిసిటీ కోసం రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయడం సరికాదని హితవు పలికారు. అంతర్గతంగా ఇద్దరు మద్దతు ఇచ్చుకుంటూ.. బయటకు మాత్రం బాధ ఉన్నట్టుగా నటిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి, బీజేపీకి, అలాగే రేవంత్ రెడ్డి, ఇద్దరు కేంద్రమంత్రులకు ఎలాంటి లోపాయికారి ఒప్పందం లేకపోతే వెంటనే ప్రపంచబ్యాంకు లోన్ ప్రతిపాదనలను ఆపించాలని కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ను సతీశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. అప్పుడే మూసీ పరివాహక ప్రజల గురించి మాట్లాడే అధికారం బీజేపీకి ఉంటుందని అన్నారు. లేకపోతే కాంగ్రెస్, బీజేపీలు రెండూ ఒక్కటేనని మరోసారి మీ అంతట మీరే ఒప్పుకున్నట్టు అవుతుందని తెలిపారు. ఈ అంశంలో గవర్నర్ జోక్యం చేసుకోవాలని సతీశ్ రెడ్డి కోరారు. గతంలో చిన్న చిన్న అంశాలకు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గవర్నర్లు ఇబ్బందులు పెట్టారని.. పాలన సరిగా సాగకుండా అడ్డుకున్నారని అన్నారు. కానీ ఇప్పుడు లక్ష కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చినా.. గవర్నర్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. గతంలో బీజేపీ పెద్ద నాయకుల ఆదేశాలతో 9 ముఖ్యమైన బిల్లులు నెలల పాటు గత గవర్నర్ ఆపారని గుర్తుచేశారు. మరి మూసీ విషయంలో బీజేపీ నాయకులు ఎందుకు గవర్నర్ ను కలిసి ఈ ప్రాజెక్టును అడ్డుకోవాలని చెప్పడం లేదని నిలదీశారు. అంటే బీజేపీది లోపల ఒక మాట.. బయట ఒకమాట.. అంతర్గతంగా హస్తంతో దోస్తీ చేస్తూ.. బయటకు మాత్రం మూసీ బాధితులకు మద్దతుగా నిలుస్తున్నట్టుగా డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు.

తెలంగాణ సమాజం

# రహదారులు బాగుంటేనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి !!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 26**

రహదారులు బాగుంటేనే అభివృద్ధి సాధ్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం లోని కొమిరెడ్డి పల్లి నుంచి హన్వాడ మండలం లోని షేక్ పల్లి వరకు 3 కోట్ల 45 లక్షల రూపాయల తో బిటి రోడ్డు నిర్మాణానికి, పరిగి ఎమ్మెల్యే లిరాంమోహన్ రెడ్డి,తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి రహదారులు ఏర్పాటు చేయుటకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ సంక్షేమ పథకాలను అందిస్తూ, వారి అభివృద్ధికి పాటుపడుతున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముండా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్, టంకర కృష్ణయ్య యాదవ్, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ, హన్వాడ మండలం కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ బొట్టు శ్రీను, యండి ఖలీం, పంచాయితీ రాజ్ డిఇ సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన

## మాజీ సర్పంచ్ నునావత్ రమేష్ నాయక్





**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి) అక్టోబర్ 25**


మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ఇటీవల పొనుగోడు గ్రామానికి చెందిన సంగెం ఉపేందర్ కుమారుడు సంగెం మణికంఠ,నీల రమేష్ కుమారుడు నీల అరుణ్ ఇటీవల కంబాలపల్లి గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపి వారి రువురి కుటుంబాలకు తన వంతు ఆర్థిక సహాయం చేసిన గూడూర్ మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కత్తి కృష్ణ మల్కాపురి చిరంజీవి ముదురు రాజాలు కర్రె రమేష్ నీల కుమారస్వామి రమేష్ గోపగాని యాదగిరి మండల మల్లేష్ హరి నాయక్ బండారి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధైద రవీందర్

**నకిరేకల్ తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 25.**

పి ఆర్ టి యు నాయకుడు ముదిరెడ్డి వీరారెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ నెంబర్ పసల జయరాజు ల మరణం చాలా బాధాకరమని వారి మరణం కుటుంబానికి తీరని లోటని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ వాపోయారు.శుక్రవారం కేతపల్లి మండల కేంద్రంలోని రాష్ట్ర నాయకుడు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి తండ్రి ముదిరెడ్డి వీరారెడ్డి దశదినకర్మ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అలాగే జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ నెంబర్ పసుల శౌరయ్య సోదరుడు కుమారుడు పసల జయరాజు గుండెపోటుతో మరణించడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ హాజరై మృతుని దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.వారి అకాల మరణం తో ఎంతోమందిని బాధ కలిగించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యంగా ఉండాలని కోరారు.ఆయన వెంటసీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలుగుబెల్లి మహేందర్ రెడ్డి కేతపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ముత్తయ్య సందీప్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి యాదగిరి శ్రీను నక్షత్ మహేష్ తదితరులు ఉన్నారు.





# కలెక్టరేట్ లో ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్ ను తిలకించిన






# రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 25**

ఖమ్మం జిల్లాలోని పర్యాటక ప్రదేశాలపై, వివిధ శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్ ను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించి తిలకించారు.శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ కు చేరుకొన్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కలెక్టరేట్ ఆవరణలో ఫోటో ఎక్జిబిషన్, స్టాల్స్ లను సందర్శించి తిలకించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వివిధ శాఖల ద్వారా ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలను రాష్ట్ర గవర్నర్ కు వివరించారు. పర్యాటక ప్రదేశాలపై సమాచార శాఖ, జిల్లా పర్యాటక శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ గవర్నర్ పరిశీలించారు. జిల్లాలోని జాఫర్ బావి, ఖమ్మం ఖిల్లా, లకారం లేక్ సస్పెన్షన్ బ్రిడ్జి, వైరా లేక్, పాలేరు రిజర్వాయర్, బోటింగ్,నేలకొండపల్లి లోని బుద్ధ స్తూపం, జమలాపురం వేంకటేశ్వర స్వామి టెంపుల్, కూసుమంచి శివాలయం, కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ మొదలగు పర్యాటక ప్రదేశాల వివరాలను కలెక్టర్ వివరించారు.వ్యవసాయ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్ లో పంట రుణమాఫీ, డ్రం సీడర్ పద్ధతిలో వరి సాగు, సేంద్రీయ వ్యవసాయం, హెల్త్ బెనిఫిట్స్ ఆఫ్ మిల్లెట్స్, ఆయిల్ పామ్ మొక్కల పెంపకం, రైతులకు కలిగే ప్రయోజనాలు తెలుపుతూ ప్రదర్శించిన వాటిని గవర్నర్ పరిశీలించి అభినందించారు.గాంధీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వొకేషనల్ ట్రైనింగ్ శిక్షకులు, విద్యార్థినిలు తయారు చేసిన చేతి వృత్తులను, ఇందిరా మహిళా శక్తి వారి చాగంటి లావణ్య మిల్లెట్ స్నాక్స్, సంచార విజ్ఞాన శాస్త్ర ప్రయోగ శాల ప్రదర్శనను గవర్నర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ సోమశేఖర శర్మ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# హైడ్రా వల్ల ఎవరికి లాభం

**హైదరాబాద్ (తెలంగాణ సమాజం ప్రతినిధి) అక్టోబర్ 26**



మళ్లీ హైదరాబాద్లో హైడ్రా అందుకున్నట్టు తెలిసింది తెలంగాణలో మరి ఇది ఉన్న వారికా లేని వారి కూడా వర్తిస్తదా 50 ఎకరాలు పైగా ఉన్నవారికి వర్తిస్తదా లేకపోతే ప్రజలు కట్టుకున్న ఇంటి పైన కూడా వర్తిస్తుంద ఇది ప్రజలే ఆలోచించాలి ఈ హైడ్రా వల్ల ఎవరికి లాభం గత బిఆర్ఎస్ ప్రభుత్వం పర్మిషన్లు ఇచ్చి పబ్లిక్ని ఇక్కట్లు పెట్టింది వాస్తవమా కాదా పర్మిషన్లు ఇచ్చిన వాళ్లు బాగున్నారు కానీ ప్రజలు దాంతో ఇల్లు కట్టుకున్న వాళ్లే బాగాలేరు ఇది గత ప్రభుత్వందా లేకపోతే ఇప్పుడుఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దా ప్రజలు టాక్సు పర్మిషన్లకు డబ్బులు కట్టి నప్పుడు లేని ఈ హైడ్రా మరి ఇప్పుడు అందుకని ప్రభుత్వాన్ని తప్పు పట్టే అవసరం లేదు కానీ గత ప్రభుత్వం తప్పు చేసిన వాళ్లని మాత్రం కంపల్సరిగా కఠినాతి కఠినంగా శిక్షించాలి ఇది ఎందుకంటే ప్రతి ఒక్క హైడ్రాలో బాధితులు ఉన్న ఎా ళ ృ ం ద ం ా బాధపడుతున్నారు తీవ్రంగా బాధపడుతూ కొంతమంది చనిపోయారు కూడా ప్రభుత్వం ఉన్నది ప్రజల కోసం కానీ ప్రజలు చావడానికి కాదు అది ఉన్న ప్రభుత్వాలు ఆలోచించాలి ఇట్లు మీ రమేష్ బహుజన సుప్రీంకోర్టు అడ్వకేట్ జై తెలంగాణ జైహింద్

# దద్దమ్మ పాలనలో ధర్నాలతో దద్దరిల్లుతున్న రాష్ట్రం

## అన్ని వర్గాల్లోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది

## ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,అక్టోబర్25**

**(తెలంగాణ సమాజం):**



దద్దమ్మ పాలనలో ధర్నాలతో తెలంగాణ రాష్ట్రం దద్దరిల్లుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. ఈమేరకు ఎక్స్లో కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. దిక్కుమాలిన పాలనలో ప్రజల జీవితాలు దిక్కుమొక్కు లేకుండా పోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అలంపూర్ నుంచి మొదలు పెడితే ఆదిలాబాద్ వరకు.. గ్రామ సచివాలయం నుంచి మొదలు రాష్ట్ర సచివాలయం వరకు.. రైతు నుంచి మొదలు రైస్ మిల్లర్ల వరకు.. కార్మికుని నుంచి మొదలు కాంట్రాక్టర్ల వరకు.. టీచర్ల నుంచి మొదలు పోలీస్ కుటుంబాల వరకు.. అవ్వాతాతల నుంచి మొదలు ఆడబిడ్డల వరకు.. విద్యార్థుల నుంచి మొదలు విద్యావంతుల వరకు.. నిరుద్యోగుల నుంచి మొదలు ఉద్యోగుల వరకు..కాంగ్రెస్ ప్రజాపతినిధుల నుంచి మొదలు ప్రతిపక్ష నాయకుల వరకు... ఒక్కరా ఇద్దరా.. ముగ్గురా మూలకున్నా ముసలవ్వ మొదలు బడిపిల్లల దాక ధర్నాలు నిరసనలు చేస్తున్నారని చెప్పారు. జనం నోటా ఆడా ఇడా అంతటా ఒకేటే స్లోగన్ వద్దురా నాయన కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. ముందు దగా-వెనక దగా.. కుడి ఎడమల దగా .. దగా.. కాంగ్రెస్ వచ్చింది-కష్టాలు తెచ్చిందని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన నేతల అరెస్టులు తప్పవని, త్వరలోనే బాంబులు పేలతాయంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి (ఓతినితిబబిaస ఖనీనిణబ్గీ÷బితి ÷ూసతినితిలజీబ ఖీaటటా) చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్టాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. ఎలాంటి బాంబులకు భయపడేది లేదని తేల్చిచెప్పారు. చంద్రబాబు, వైఎస్ఆర్ వంటి వారితోనే పోరాటం చేశామని.. మీరో లెక్కా అంటూ విరుచుకుపడ్డారు. పొంగులేటి బాంబులు తుస్సే అంటూ మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు.

# ఫోన్లను రికవరీ చేయడంలో నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ రికార్డ్

**నాగర్ కర్నూల్ (తెలంగాణ సమాజం ప్రతినిధి) అక్టోబర్ 25**

నాగర్ కర్నూల్ జిల్లా లో 105 ఫోన్లను రికవరీ చేసిన స్పెషల్ టీంను అభినందించిన జిల్లా ఎస్పీనాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆఫీసు నందు నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ చే ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది, దీనిలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు పోగొట్టుకున్న 105 ఫోన్లను సుమారు వాటి విలువ 20 లక్షలు ఉంటుంది.ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు ఇవ్వడం జరిగింది.ఈ ఫోన్లను స్పెషల్ టీం ను ఏర్పాటు చేసి రికవరీ చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ స్పెషల్ టీం ఎడిడిఎల్ఎస్పీసిహెచ్.రామేశ్వర్ ఆధ్వర్యంలో నడిచిందని దీనిలో ముఖ్యపాత్ర ఐటి కోర్ టీం విక్రమ్ మరియు పోలీస్ స్టేషన్ ల నుంచి ఇతర సిబ్బంది ఉన్నారని జిల్లా ఎస్పీ తెలిపి స్పెషల్ టీం లో ఉన్న వారిని ప్రశంసించడం జరిగింది ,ఇక ముందు మంచిగా పని చేసి మిగిలి ఉన్న మొబైల్స్ అన్ని రికవరీ చేయాల్సిందిగా తెలిపారు,ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎడిడిఎల్ఎస్పీ సిహెచ్ రామేశ్వర్, ఎస్.పి. సి సి బాలరాజు తో పాటు ఇతరత్రా పోలీస్ స్టేషన్ల నుంచి నజీర్. చిరంజీవి పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది.





# ధర్మం సమాజ్ పార్టీ, కార్యకర్తల మహా సమ్మేళనం విజయవంతం చేయండి

**మిర్యాలగూడ తెలంగాణ సమాజం అక్టోబర్ 25**

మిర్యాలగూడ మండల కేంద్రంలో ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మండల కన్వీనర్ రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా 90% %దీజ ాజ ాు% పిడిత ప్రజానీకం కోసం వారి ఆత్మ గౌరవం,అధికారం కోసం, అగ్ర వర్ణ భూస్వామ్య రాజకీయ వ్యవస్థ పై యుద్ధం చేయడానికి ధర్మసమాజ్ పార్టీ స్థాపించడం జరిగింది, పార్టీ నిర్మాణం సమీక్ష భవిష్యత్ కొరకు ధర్మసమాజ్ పార్టీ కార్యక్రమాన్ని నెల 3 తేదీన హైదరాబాదులో ఆదిభట్ల లో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలు విద్యావంతులు రాజ్యాంగ ప్రేమికులు ప్రజాస్వామ్యవాదులు విజయవంతం చేయాలని కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కోకన్వీనర్ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లయ్య మహారాజ్, వెంకటేష్,కళ్యాణ్,నవీన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు



# ముగిసిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ తరగతులు

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 22.**

గ్రామాల ప్రజలకు పరిశుభ్రమైన త్రాగునీరు అందించేందుకు ఏర్పాటుచేసిన శిక్షణ తరగతులతో నీటి వినియోగంలో వృధాను అరికట్టి ప్రజలకు మంచి త్రాగునీరు అందే విధంగా ఉపయోగపడుతు%శీ%దని డి ఈ వెంకట్ రెడ్డి అన్నారు.దామరచర్ల మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు కోసం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులు గత ఐదు రోజులుగా నిర్వహిస్తూ శుక్రవారం తో ముగిసినట్లు డి వెంకట్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా డిఈ వెంకటరెడ్డి మాట్లాడుతూ త్రాగునీటి సరఫరా వినియోగంలో నీటి వృధాను అరికట్టి ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందించే విధంగా సిబ్బంది పని చేయాలని అన్నారు.అలాగే పైప్ లైన్ లీకేజీ గేట్ వాల్ మరమ్మత్తులు తదితర పనుల్లో ఎటువంటి ఆలస్యం లేకుండా త్రాగునీటి సరఫరాలో అవాంతరాలు కలగకుండా చూడాలని అన్నారు.త్రాగునీరు సరఫరా లో కలుషిత%శీ% కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు క్లోరినేషన్ చేసే విధానం గురించి త్రాగునీటి నాణ్యత పరీక్షలు గురించి క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జిఎస్ మూర్తి ఎంపీ ఓ వెంకటేశ్వర్లు ఏఈ చిన్ని నాయక్ దినేష్ సింధు మొయినుద్దీన్ అన్వర్ నీటి నాణ్యత పరీక్ష సిబ్బంది క్రాంతి కుమార్ మధు శ్రీనివాస్ సుష్మిత ల్యాబ్ సిబ్బంది ఎమ్మెస్ హెల్పర్స్ గ్రామ మంచినీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.





# సమీకృత బాలుర మరియు బాలికల అధునాతన సాంకేతిక
# కేంద్ర భవనానికి శంకుస్థాపన!!



**9.48 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత బాలుర బాలికల అధునాతన సాంకేతిక కేంద్ర భవనానికి శంకుస్థాపన ఉపాధి అవకాశాలు పెంచడమే ప్రధాన ఉద్దేశం భవిష్యత్తు తరాలకు భరోసా కల్పించి, వారి జీవితాలకు మెరుగైన జీవనోపాధి కల్పించడం అడ్వాన్స్ టెక్నాలజీ తో నూతనంగా 6 కోర్సులు ప్రారంభం**

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 26**

మహబూబ్ నగర్ జిల్లా కు ఒక సువర్ణ అధ్యాయం ప్రారంభమైంది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని, పిల్లల మర్రి రోడ్ లో ?9.48 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత బాలుర మరియు బాలికల అధునాతన సాంకేతిక కేంద్ర భవనానికి రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇండస్ట్రీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఒక ఆలోచన చేసి పేద విద్యార్థులు చదువుతున్న ఐటిఐ ని ఇంటర్నేషనల్ స్థాయికి తీసుకురావాలని ఒక మంచి లక్ష్యం తో కార్పొరేట్ లో ఎటువంటి ఉద్యోగాలు అవసరమో అటువంటి స్కిల్స్ పేద విద్యార్థులకు నేర్పించాలని ఆలోచన చేసి వాళ్ళు దావోస్ కి వెళ్ళినప్పుడు అక్కడ టాటా ప్రాజెక్ట్స్ తో ఒక ఒప్పందం చేసుకున్నారని, టిసిఎస్ ప్రధాన భాగస్వామిగా ఒప్పందం చేసుకొని దాదాపు 2300 కోట్ల పెట్టుబడుల తో మన గ్రామీణ ప్రాంతాల్లో ఐటిఐ చదివే విద్యార్థిని విద్యార్థులకు ప్రపంచ స్థాయి శిక్షణ ఇవ్వాలని లక్ష్యం తో ఒక బ్రహ్మాండమైన ఆలోచన చేశారని వారి ఆలోచన కు రూపం ఇస్తూ, మొత్తం తెలంగాణ రాష్ట్రంలోని 65 ఐటిఐ లను అధునాతన శిక్షణా కేంద్రాలుగా, నైపుణ్య క్షేత్రాలుగా మార్చాలని, ఒక భగీరథ ప్రయత్నం గా ఈరోజు మహబూబ్ నగర్ జిల్లాలో మొట్టమొదటి దఫా గా మనకు కూడా ఒక అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ఇక్కడ మంజూరు అయిందని ఆయన చెప్పారు . ఎటిసి భవనాలకు ఈరోజు గౌర మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి చేతులమీదుగా శంకుస్థాపన చేయడం చాలా శుభసూచకం, సంతోషదాయకం అని ఆయన చెప్పారు. ఈ ఐటిఐ కళాశాల లో ఆరు కోర్సులు మహబూబ్ నగర్ కేంద్రంగా మొదలు కాబోతున్నాయి ఇవి టాటా ప్రాజెక్ట్స్ వాళ్ళ డిజైన్ చేసిన కోర్సుని, ఈ కోర్సులలో అన్ని కూడా డిప్లమా కోర్సులు ఇవి ఒక్క సంవత్సరం కోర్సులు, రెండు సంవత్సరాల కోర్సులు అని ఆయన చెప్పారు. ఈ శిక్షణ పూర్తి చేసిన బాలికలకు కంపెనీ వాళ్లే వచ్చి వాళ్ళకు ఉద్యోగాలు ఇస్తారని, ట్రైనింగ్ ఎక్విప్మెంట్ మొత్తం కూడా ప్రైవేట్ పబ్లిక్ భాగస్వామ్యం తో మన ప్రభుత్వం టాటా ప్రాజెక్ట్ వాళ్ళు సమకూర్చి ఒక ఉత్తమమైన నైపుణ్య సెంటర్ ని ఇక్కడ మహబూబ్ నగర్ లో ఈరోజు మనం ప్రారంభోత్సవం చేసుకోబోతున్నాం అని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ లోనే కాదు అచ్చంపేట లో కూడా ఎటిసి సెంటర్ ప్రారంభం కాబోతోందని, అధునాతన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్స్ గా రూపొందుతున్న రాష్ట్రం లోని 65 ఐటిఐ కేంద్రాలలో నవంబర్, డిసెంబర్ లో ఈ కోర్సులు మొదలు అవుతాయని, ఆయన చెప్పారు . ఐటిఐ ఎటిసి సెంటర్ ఒక్కటే కాదు మనం అడిగిన వెంటనే పెద్దపల్లిలో ఒక టాస్క్ సెంటర్ మంజూరు చేయించారు, సెకండ్ టాస్క్ సెంటరు అయితే స్కిల్ డెవలప్మెంట్ కి ఇక్కడ మహబూబ్ నగర్ లో వాళ్ళు గతంలో మంజూరు చేయించడం జరిగిందని, కాబట్టి మనందరికీ కూడా విద్యార్థులకు ముఖ్యంగా ఐటిఐ చేసే విద్యార్థిని విద్యార్థులకు మంచి రోజులు రాబోతున్నాయి అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, షాద్ నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్, ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, ఎస్టీ సెల్ లింగం నాయక్, కౌన్సిలర్లు, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్, జిల్లా అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీటి నల్లాలో మురుగునీరు కలకలం





**సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ సంఘటను-వెంటనే సమస్యను తీర్చాలని స్థానికుల డిమాండ్.**

**మిర్యాలగూడ తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 25.**

రోజువారి మాదిరి నల్లాల నీరు కోసం ఎదురుచూసిన మిర్యాలగూడ వాసులు నీరు వస్తుందన్న విషయంతో నల్లాల వద్ద బకెట్లు నిప్పుకోవడంతో ములుగునీరు రావడంతో ఈదుల గూడెంలో 4 వార్డులో కళకలం జరిగింది.స్థానికులు మద్దిమడుగు సైదులు పులికంటి అశోక్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం ఎప్పటి మాదిరి మిర్యాలగూడ ఈదులగూడెం 4 వార్డులో ని ప్రజలు నల్లాలో నీరు బకెట్లు నింపడంతో మురుగునీరు రావడంతో అవాక్కయ్యారు.ఈ మురుగు నీరు సరఫరా చేస్తున్నా సంబంధిత అధికారుల నిర్లక్ష్య వైఖరి వలన మాత్రమే జరిగిందని ఈ నీరు త్రాగి ప్రజలు అనారోగ్య బారిన పడే ప్రమాదం ఉందని వాపోయారు.సంబంధిత అధికారులపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరోసారి ఈ సంఘటన జరగకుండా చూడాలని స్థానిక ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఖమ్మం కమిషనరేట్ లో ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ:

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్త తెలిపారు**

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరోఅక్టోబర్.25.**



ఖమ్మంపోలీస్.కమిషనరేట్.ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ఖమ్మం కమిషనరేట్లో అందుబాటులోకి వచ్చిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నేర న్యాయ వ్యవస్థ నిర్వహణలో విశ్వసనీయమైన శాస్త్రీయ సేవలను అందిస్తూ.శాస్త్రీయ పరిశోధన రంగంలో స్థిరమైన పురోగతిని సాధిస్తున్న ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ని ఖమ్మం జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, మాహబుబాబాద్, సూర్యాపేట జిల్లాలకు అందుబాటులో వుండేవిధంగా నగరంలోని జూబ్లీ పురా, ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా వున్న ప్రభుత్వ భవనంలో (%బాశ్రీస ఖూౕా శీటటఱఎవ%) ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ఏర్పాటు చేశారని తెలిపారు. ఇకపై ఈ నాలుగు జిల్లాలకు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ సేవలు అందుబాటులో వుంటాయని తెలిపారు. హత్య, మానభంగం,దోపిడీ కేసుల్లో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణం సంభవించిన మరణ కారణం తెలుసుకోవడం నేర దర్యాప్తులో అతి ముఖ్యమైన అంశమని, ఇలాంటి కేసుల్లో వైద్యాధికారి శవాన్ని పరీక్షించి, కడుపులోని భాగాలు రక్తం, మెదడు, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు మొదలగు శరీర భాగాలు తీసి గతంలో వరంగల్ జిల్లా ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీకి పంపి వాటిని పరీక్షించేవారని, ఇప్పుడు ఖమ్మం ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ విభాగంలో పనిచేసే నిపుణులు శాస్త్రీయ విజ్ఞానంతో పరీక్షించడం జరుగుతుందని తెలిపారు కాబట్టి నాలుగు జిల్లాల పోలీస్ అధికారులు ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసేంతవరకు పోరాడుతాం

**తహసిల్దార్ కి వినతి పత్రం అందించిన ఎస్ ఎఫ్ ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్.**

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 25.**





ఎన్ని ప్రభుత్వాలు మారినా పేద విద్యార్థులకు అందించవలసిన ఫీజు రీయింబర్స్మెంట్ దరల కనుగుణంగా మెస్ చార్జీల పెంపు పై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ కార్యదర్శి వీరన్న నాయక్ ఆరోపించారు.స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ విద్యార్థుల ఆధ్వర్యంలో దామరచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు పుస్తకాలు చదువుతూ నిరసన నిరసన తెలిపారు. దామరచర్ల.అనంతరం భారత విద్యార్థి ఫెడరేషన్ మండల కమిటీ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో గకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 8,300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలనీ ఎస్ఎఫ్ఐ పక్షాన డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ పీజీ ఇంటర్మీడియట్ పారామెడికల్ కళాశాల యజమాన్యాలు స్వయంగా కళాశాలలు బంద్ పెట్టి ఆందోళనలు చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రపోతుందని ప్రశ్నించారు.పేద మధ్యతరగతి విద్యార్థులకు అందించే స్కాలర్షిప్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు.ప్రైవేట్ కళాశాలలో చదువులు పూర్తిచేసుకుని పై చదువులకు పోవాలంటే స్కాలర్షిప్ రాక ఫీజు కట్టి సర్టిఫికెట్లు తీసుకుపోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లు విద్యార్థుల ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమన్నారు.రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద మధ్యతరగతి విద్యార్థుల బతుకులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కూడగట్టి బలమైన విద్యార్థి ఉద్యమాలు చేపట్టక తప్పదని హెచ్చరించారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే విద్యార్థులు తలుచుకుంటే ప్రభుత్వ పునాదులు కదులుతాయని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ప్రవీణ్ సింహాద్రి కిట్టు గణేష్ విష్ణు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**డిసిసి ఉపాధ్యక్షులు బొలుసని భీమ్ రెడ్డి**

**మండల పార్టీ అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు**

**(కులకచర్ల : తెలంగాణ సమాజం : అక్టోబర్ : 25)**



మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని డిసిసి ఉపాధ్యక్షులు బొలుసని భీమ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ లు అన్నారు.పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం కులకచర్ల మండల పరిధిలోని చాపల గూడెం గ్రామంలో మహాలక్ష్మి పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు, మొదలైన సంక్షేమ పథకాలను అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను ఇప్పటికే ఉచిత విద్యుత్, మహిళలకుఉచిత బస్సు సౌకర్యం, రైతులకు 2 లక్షల రుణమాఫీ,రూ 500లకే గ్యాస్ సిలిండర్లను ఇచ్చిన ప్రతి హామీని పక్కాగా అమలు పరుస్తున్నామని వారు పేర్కొన్నారు. అతి త్వరలోనే డిజిటల్ రేషన్ కార్డులు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు చింతకాయల జంగయ్య, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి చెలిమిళ్ళ ఆనందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా మీడియా అధికార ప్రతినిధిగా

**చెన్నారావుపేట గ్రామానికి చెందిన నర్మెట యాదగిరి నియామకం.**



**తెలంగాణ సమాజం వరంగల్ జిల్లా బ్యూరో**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షు లు చీమ శ్రీనివాస్, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ లు వరంగల్ జిల్లా చెన్నారావు పేట గ్రామానికి చెందిన నర్మెట యాదగిరిని ఉద్యమకారుల జిల్లా మీడియా అధికార ప్రతినిధిగా నియమించడం జరిగింది నాపై నమ్మకం తో నన్ను నియమించిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీకి, డివిజన్, మండల కమిటీల నాయకులకు అందరికి ధన్యవాదాలు తెలుపు తున్నాను

# మత్స్యకారులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలి

**నాగర్ కర్నూల్ తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 25**

తిమ్మాజిపేట మండలం పరిధిలో వివిధ గ్రామాలకు ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ చేయడం జరిగింది డీఎస్పీఎస్ జిల్లా అధ్యక్షులు వాకిడి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఉచిత చాప పిల్లలతోటి ఆర్థిక అభివృద్ధి వంటి రంగాలలో మత్స్యకారులు సమగ్రంగా అభివృద్ధి చెందాలని కోరారు. అలాగే మత్స్యకారులు జిల్లా అధ్యక్షులకు మత్స్యకారుల సమస్యలను వివరించగా అధ్యక్షులు ఆంజనేయులు సానుకూలంగా స్పందించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ వాకిటి ఆంజనేయులు, జిల్లా డైరెక్టర్ ఆవుల ఈశ్వర్, డాక్టర్ దోమ బాలరాజు సార్ తిమ్మాజీపేట మండలం ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కావలి లక్ష్మయ్య, కొడ్పడితి సొసైటీ అధ్యక్షులు కృష్ణయ్య, మరికల్ సొసైటీ అధ్యక్షులు నాగులు, గొరిటా సొసైటీ అధ్యక్షులు పుల్లగిరి సొసైటీ అధ్యక్షులు రమేష్, మండల మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఒడిషాలో తీరం దాటిన దానా తుఫాన్

**తీరం వెంట 120 కి.మీ వేగంతో గాలులు**

**గాలుల ధాటికి పలుచోట్ల నేలకూలిన చెట్లు**

**తీరప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు**

**విశాఖపట్టణం,అక్టోబర్25(తెలంగాణ సమాజం):**

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'దానా' తుపాను తీరం దాటింది. ఒడిశాలోని బిత్తర్‌కనిక జాతీయ పార్క్, ధమ్రా మధ్య గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ప్రక్రియ ప్రారంభమైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. శుక్రవారం ఉదయం వరకు ఇది కొనసాగి తుపాన్ బలహీనపడనుంది. తుపాను తీరం దాటే సమయంలో భద్రక్, కేంద్రపార జిల్లాల్లో గంటలకు 120 కి.మీ వేగంతో తీవ్రంగా గాలులు వీచాయి. గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు నేలకూలాయి. తుపాన్ ప్రభావంతో ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. విద్యా సంస్థలకు శుక్రవారం సెలవు ప్రకటించాలని అధికారులు రెండు రాష్ట్రాలకు సూచించారు. కోల్‌కతా, భువనేశ్వర్ ఎయిర్‌పోర్ట్‌ను గురువారం సాయంత్రం శుక్రవారం 9 గంటల వరకు మూసి ఉంచనున్నారు. రెండు రాష్ట్రాల్లో మొత్తం 400 రైళ్లను రద్దు చేశారు. అధికారులు తుపాను ప్రభావితమయ్యే ప్రాంతాలను నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియ చేపట్టారు. తీవ్ర తుఫాన్ దానా .. శుక్రవారం తెల్లవారు జామున పూరి సమీపంలోని ధమ్రా- హబలి ఖాతి మధ్య ప్రాంతంలో తీరాన్ని దాటింది. దీంతో ఈ ప్రాంతంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. గంటకు వంద నుంచి నూట ఇరవై కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాళ్లు తీరం దాటి సమయంలో వీస్తున్నాయి. ఇప్పుడు పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుంది... ఇది క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉత్తర ఒరిస్సా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీని ప్రభావంతో ఉత్తరకొస్తా జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కూడా అక్కడక్కడ వర్షాలు పడడానికి ఆస్కారం ఉంది. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్



మాట్లాడుతూ.. హబాలి ఖాతి నేచర్ క్యాంప్, ధమ్రాకు సమీపంలో తుపాన్ 'దానా' తీరం దాటిందని, రాత్రి 1:30 గంటల నుంచి శుక్రవారం తెల్లవారు జాము 3:30 గంటల మధ్య తీరం దాటిందన్నారు. ల్యాండ్‌ఫాల్ ప్రక్రియ మరో 2-3 గంటల పాటు కొనసాగుతుందని, ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ మధ్యాహ్నం నుంచి క్రమంగా బలహీన పడుతుందని, ఉత్తరాంధ్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రోణంకి కూర్మనాథ్ సూచించారు. మరోవైపు దానా తుపానుతో రాష్ట్రానికి ముప్పు తప్పింది. తూర్పు మధ్య బంగాళాఖాతంలోని తీవ్ర వాయుగుండం పశ్చిమ వాయవ్యంగా పయనించి బుధవారం నాటికి తుఫాన్‌గా బలపడింది. తరువాత వాయవ్యంగా గంటకు 12 కి.మీ. వేగంతో ప్రయాణిస్తూ రాత్రి 10 గంటలకు ఒడిసాలోని పారాదీప్‌కు 420 కి.మీ, ధామ్రాకు 450 కి.మీ, సాగర్ ద్వీపానికి (పశ్చిమ బెంగాల్) 500 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. దీనికి ఒమన్ దేశం సూచించిన 'దానా' అని పేరు పెట్టారు. తుఫాను వాయవ్యంగా పయనించే క్రమంలో తీవ్ర తుఫాన్‌గా బలపడి ఈరోజు ఉదయానికి వాయవ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించింది. ఈ క్రమంలో తీవ్ర తుఫాన్ ఒడిసాలో తీరం దాటిన నేపథ్యంలో ఏపీకి ప్రత్యేకించి ఉత్తరాంధ్రకు ముప్పు తప్పింది. తీరం దాటే సమయంలో ఉత్తరాంధ్రలో పలుచోట్ల చెదురుమదురు వర్షాలు మాత్రమే కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఉత్తరాంధ్ర తీరం వెంబడి బలమైన గాలులు వీస్తున్నందున ఈనెల 26 వరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని విశాఖ తుఫాన్ హెచ్చరిక కేంద్రం హెచ్చరించింది. విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం ఓడరేవులలో రెండో నంబరు హెచ్చరిక ఎగురవేశారు. కళింగపట్నం, భీమునిపట్నం ఓడరేవులకు సమాచారం అందించారు.

## రైతులారా కన్నీరు వద్దు కన్నకొడుకులగా తోడుంటా. ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 25.**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తుందని అన్నదాతకు అండగా నిరంతరం తోడు గా ఉంటుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.నియోజకవర్గం లో మిర్యాలగూడ దామరచర్ల మండలాల్లో అకాల వర్షాల కారణంగా జరిగిన వరి పంట నష్టం తో కన్నీరు పెట్టుకుంటున్న రైతులను శుక్రవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పరామర్శించారు.అనంతరం ఆయన ఆయా ఏరియాలను వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించి ప్రభుత్వానికి తెలియజేసి నష్టపోయిన ప్రతీ రైతుకి తగిన నష్టపరిహారం అందేలా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అధైర్య పడవలసిన అవసరం లేదని ఇది రైతు ప్రభుత్వం అని గుర్తు చేశారు.రైతు ఎప్పుడూ కన్నీరు పెట్టుకోవద్దని మేము ఎప్పుడూ అండగా నిలబడతాము అని అన్నారు.ఈ పర్యటనతో రైతులు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



## శౌర్య విహారంచేస్తున్న కుక్కలు కోతల బెడద ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం పంచాయతీ

**కుక్కలు,కోతులబెడదనుంచిప్రజలను కాపాడండి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్న పాలేరునియోజకవర్గయువజనకాంగ్రెస్.ఉపాధ్యక్షులుభూక్యసురేస్ నాయక్**

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 25**



ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం గ్రామపంచాయతీ లో సైర్య విహారం చేస్తుభయభ్రాంతులకు గురి చేస్తున్న కుక్కలు, కోతుల బెడదనుంచి ప్రజలను కాపాడాలని పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ అధికారులను కోరారు. ఏదులాపురం పంచాయతీ పరిధిలోని పలు వెంచర్ల లోని కాలనీలు, వరంగల్ క్రాస్ రోడ్డు, చిన్న తండా, తాళ్ళేసి తండా, సత్యనారాయణపురం వీధుల వెంట వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుంది వీటి బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒక్కో బజారులో 50 నుంచి 60 కుక్కలు ఉండడంతో అటు నుంచి చిన్నారులు, వృద్ధులు నడిచి వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు అన్నారు. ఈ బెడద విద్యార్థులకు ప్రాణ సంకటంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రులు కుక్కల అరుపులతో నిద్రలేని పరిస్థితులు ఉన్నాయంటే ఎంతటి విపత్కర పరిస్థితులు ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర లేదన్నారు . ప్రధానంగా శ్రీరామ్ నగర్ లో ఎంతో మంది చిన్నారులు కుక్కకాటుకు గురైనట్టు గుర్తు చేశారు వీటి పరిస్థితి ఇలా ఉంటే కోతుల బెడద మరో తీరుగా ఉందని, ఇండ్ల ల్లోకి వెళ్లి గందరగోళం సృష్టిస్తున్నాయన్నారు. దీంతో మహిళలు భయభ్రాంతులకు గురవుతూ తప్పించుకునే పరిస్థితుల్లో కిందపడి గాయాలపాలు కావడంతో పాటు కోతి కాటుకు గురైతున్నట్టు పేర్కొన్నారు. అలాగే కోతులు వారిపై ఎగబడే ప్రయత్నం చేసిన సమయంలో తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా దెబ్బలు తగిలిన ఘటనలు ఉన్నాయన్నారు .దీనిపై అధికారులు తక్షణమే స్పందించి, సమస్యను పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## భవనిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టం తీసుకురావాలి ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి

**తెలంగాణ సమాజం కంగ్టి, అక్టోబర్ 25**

నారాయణఖేడ్ నియోజకవర్గంలో భవనిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టం తీసుకురావాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి అన్నారు ఈ సందర్భంగా కార్మికులు రోజువారి కూలీ చేసుకుంటే పూట గడవని స్థితిలో కార్మికులు ఉన్న కార్మికుల కనీసం ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు సంక్షేమ చట్టాలు ఉన్న అవి కార్మికులకు తెలియకపోవడంతో కనీసం గుర్తింపు కార్డు లేని పరిస్థితి కూడా కార్మికులకు వెంటనే ప్రభుత్వం గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రత్యేక ప్యాకేజీ ప్రభుత్వం ప్రకటించాలని భవనిర్మాణ కార్మికులకు సంక్షేమ నిధిని పెంచాలని అన్నారు ప్రత్యేకంగా లేబర్ ఆఫీసర్ ప్రతి కార్మికుడికి లేబర్ కార్డు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు పెండింగ్లో ఉన్న లేబర్ కార్డులను వెంటనే ఇవ్వాలని అన్నారు ముఖ్యంగా కార్మికులకు కనీసం రోజువారీ కూలీ వేతనాలు ఇచ్చే విధంగా లేబర్ చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కార్మికులు గోపాల్ సాయిలు లక్ష్మయ్య శ్రీనివాస్ రాములు తదితరులు పాల్గొన్నారు




## భాగ్య కు ఆర్థిక సాయం అందించిన బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్

**మరికొంత మంది దాతలు ముందుకు రావాలి**

**ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్**

**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి) అక్టోబర్ 25**



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కేంద్రానికి చెందిన దయ్యాల భాగ్య అంతర్జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికై ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ ను సంప్రదించగా కాంబోడియాలో నిర్వహించే త్రో బాల్ పోటీల్లో పాల్గొనడానికి బెస్ట్ ఫ్రెండ్స్ త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ దాతల సహకారంతో 32వేల రూపాయలను చెక్ రూపంలో భాగ్య కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గూడూరు మండల విద్యాశాఖ అధికారి జంజర్ల రవికుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ భాగ్యకి ఉన్నత చదువుల కోసం తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని, తగిన సలహాలు సూచనలు ఇస్తూ ఈ ఈ సహాయాన్ని అందించిన ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ భాగ్యకి మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయాలని కోరారు భవిష్యత్తులో అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం భాగ్య మాట్లాడుతూ ఈ సహాయాన్ని అందించిన బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ సభ్యులు గూడూరు మండల ఐ జె యూ యూనియన్ అధ్యక్షులు గుర్రపు యాకాంబ్రం, పెండ్యాల కృష్ణ ,సోమ రవి, జన్ను రాజమౌళి ,సుమన్ టీవీ ఇన్చార్జి వెంకటేష్ , గంగారాం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాదగిరి, ఎ బి ఎన్ నర్సంపేట ఇన్చార్జి బుర్ర వేణు,అశోక్, శ్రీధర్, ఇమ్రాన్, గెల్లె సాంబ మూర్తి, సొనబోయిన రవి చంద్ర, కొలువుల రాము,పొనుక విజయ్,తోగరు కమలాకర్ రెడ్డి లతో పాటు తల్లి తండ్రులు కొమురమ్మ కొమురయ్య లు పాల్గొన్నారు.

## కేజీబీవి ఆర్ వో ప్లాంటును మరమ్మతు చేయించిన - బుడిపె సతీష్ గౌడ్

**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి)అక్టోబర్ 25**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి లోని కేజీబీవీ పాఠశాలలో ఆర్వో ప్లాంటును గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగ సతీష్ గౌడ్ మరమ్మతు చేయించారు. సుమారు నాలుగు ఏళ్లుగా పనిచేయకుండా ఉన్న ప్లాంటు ను బుడిగ సతీష్ తన సొంత ఖర్చులతో మరమ్మతు చేయించి, తాగునీటి సమస్యను పరిష్కరించారు శుక్రవారం పాఠశాల పర్యవేక్షణకు విచ్చేసిన ఎం ఇ వో ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ రీ ఓపెనింగ్ చేయించారు ఇందుకుగాను పాఠశాల ఎస్ వో సునీత,ఉపాధ్యాయిని బృందం మరియు పాఠశాల విద్యార్థినులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూపతి శ్రీను కస్తూరిబా పాఠశాల అధ్యాపకుల సిబ్బంది పాల్గొన్నారు



## స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసేంత వరకు పోరాడుతాం

**- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్**

**వేములపల్లి తెలంగాణ సమాజం ప్రతినిధి:**




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వేములపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వేములపల్లి మండల ఎమ్ఆర్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ వేములపల్లి మండల కార్యదర్శి పుట్ట సంపత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న8300కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలనీ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నల్లగొండ కేంద్రంలో నిర్వహించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ పీజీ ఇంటర్మీడియట్ పారామెడికల్ కళాశాల యజమాన్యాలు స్వయంగా కళాశాలలు బంద్ పెట్టి ఆందోళనలు చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రపోతుందని ప్రశ్నించారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు అందించే స్కాలర్షిప్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. ప్రైవేట్ కళాశాలలో చదువులు పూర్తిచేసుకుని పై చదువులకు పోవాలంటే స్కాలర్షిప్ రాలేదు ఫీజు రీయింబర్స్మెంట్ రాలేదు ఫీజు కట్టి సర్టిఫికెట్లు తీసుకుపోవాలని చెప్పేసి యజమాన్యాలు మరియ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లు విద్యార్థుల ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద మధ్యతరగతి విద్యార్థుల బతుకులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కూడగట్టి బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించి ఈ ప్రభుత్వం మీద బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే విద్యార్థులు తలుచుకుంటే ప్రభుత్వ పునాదులు కదులుతాయని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దు అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మాతంగి కార్తీక్ మండల నాయకులు శివ మనీ, సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## సర్వక దినోత్సవం సందర్భంగా జోహార్ జోహార్ అమరుల జవాన్లకు జోహార జిల్లా ఎస్పీ

**పరిగి అక్టోబర్ 26 తెలంగాణ సమాజం రిపోర్టర్**

వికారాబాద్ జిల్లాలో అమరుల స్మారక దినోత్సవ శుభసందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి డి.ఎస్.పి సీఐ ఎస్ఐ ట్రైనింగ్ లో ఉన్న కొత్త కానిస్టేబుల్ పబ్లిక్ సమూహంలో నిర్వహించిన మూడు కిలోమీటర్లు రన్నింగ్ సైకిల్ రేసు పాల్గొన్న వికారాబాద్ అసోసియేషన్ అధ్యక్షులుకావలి లింగమయ్య సహాయ అధ్యక్షులు గురునాథ్ రెడ్డి జిల్లా కోఆర్డినేటర్ నర్సింహులు మహేందర్ ప్రతి ఒక్కరూ స్మృతి దివస్ పాల్గొన్న శుభ సందర్భం వికారాబాద్ అసోసియేషన్ ద్వారా గౌరవ పెద్దలందరికీ మరియు ఈ కార్యక్రమాన్ని చేపట్టిన జిల్లా ఎస్ పి సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కి హృదయపూర్వక అభివందనాలు





# భారత్, చైనాల మధ్య కుదిరిన సయోధ్య

## సరిహద్దు వెంబడి బలగాల ఉపసంహరణ

## వెనక్కి వెళుతున్న ఇరు దేశాల బలగాలు

**న్యూఢిల్లీ,అక్టోబర్25(తెలంగాణ సమాజం):**

భారత్, చైనాల మధ్య వాస్తవాధీన రేఖ వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలికేలా ఇటీవల ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందం జరిగింది. ఇది చర్చలకు ఉన్న బలమని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. అందుకు అనుగుణంగానే సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ ప్రక్రియ తాజాగా మొదలైంది. తూర్పు లద్దాఖ్ సెక్టార్‌లోని రెండు కీలకప్రాంతాలైన డెమ్చోక్, డెస్పాంగ్ నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి మరలుతున్నట్లు భారత రక్షణశాఖ అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఒప్పందం ప్రకారం.. ఈ ప్రాంతంలోని సైనిక సామగ్రి, ఇతర పరికరాలను భారత బలగాలు వెనక్కి తీసుకొస్తున్నట్లు ఆ అధికారులు పేర్కొన్నారు. ఇక్కడి టెంట్లు, తాత్కాలిక నిర్మాణాలను కూడా ఇరుదేశాల బలగాలు తొలగిస్తున్నట్లు వెల్లడించారు. చార్డింగ్ లా పాస్‌కు సమీపంలోని నదికి పశ్చిమదిశగా భారత బలగాలు, తూర్పు దిశగా చైనా బలగాలు వెనక్కివెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈప్రాంతాల్లో సరిహద్దులకు ఇరువైపులా దాదాపు 10-12 తాత్కాలిక నిర్మాణాలు, 12 టెంట్లు ఉన్నట్లు తెలుస్తోంది. బలగాల ఉపసంహరణ ప్రక్రియంతా పూర్తయిన తర్వాత మరో 4-5 రోజుల్లో డెస్పాంగ్, డెమ్చోక్ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను పునరుద్ధరించనున్నట్లు సమాచారం. వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై ఇరుదేశాల మధ్య ఇటీవల ఒప్పందం కుదిరింది. దీనిప్రకారం.. 2020 గల్వాన్ ఘర్షణలకు ముందు నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి కొనసాగనుంది. ఇరుదేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఇటీవల జరిగిన బ్రిక్స్ సదస్సులో ఈ ఒప్పందాన్ని ఇరుదేశాల నేతలు మోదీ, జిన్‌పింగ్ ధ్రువీకరించారు. 2020 జూన్ 15న తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్-చైనా సైనికుల మధ్య జరిగిన తీవ్ర ఘర్షణ ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. ఈ ఘర్షణలో తెలంగాణకు చెందిన కర్నల్ సంతోష్‌బాబు సహా 20 మంది భారత సైనికులు వీరమరణం పొందారు. చైనా కూడా భారీగా సైనికులను కోల్పోయింది. కానీ ఆ సంఖ్యను వెల్లడించలేదు. చాలా నెలల తర్వాత ఐదుగురు చనిపోయినట్లు అధికారికంగా అంగీకరించింది. ఈ ఘర్షణల నేపథ్యంలో ఇరుదేశాలు ఎల్ఏసీ వెంబడి భారీస్థాయిలో బలగాలను మోహరించాయి. అప్పటినుంచి రెండుదేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ తర్వాత ప్రతిష్టంభనను తొలగించేందుకు ఇరుదేశాల మధ్య పలుమార్లు దౌత్య, కమాండర్ స్థాయి చర్చలు జరిగాయి. వాటి ఫలితంగా ఇప్పటికే కొన్ని ప్రాంతాల నుంచి బలగాలను ఉపసంహరించగా.. ఘర్షణల కేంద్రమైన డెమ్చోక్, డెస్పాంగ్ వద్ద మాత్రం బలగాలు కొనసాగుతూ వచ్చాయి.

# నౌక ఢీకొనడంతో కూలిన బాల్టిమోర్ వంతెన

## రూ.840 కోట్లు చెల్లించేందుకు అంగీకారం

**న్యూయార్క్,అక్టోబర్25(తెలంగాణ సమాజం):**


అమెరికాలోని బాల్టిమోర్‌లో నౌక ఢీకొనడంతో ఓ వంతెన కూలి పోయింది. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఈ ఘటనపై కార్గోషిప్‌కు చెందిన యజమానితో రూ. 840 కోట్ల నష్టపరిహారం చెల్లింపునకు ఒప్పందం జరిగినట్లు అమెరికా న్యాయశాఖ తెలిపింది. 'ఆరుగురి ప్రాణాలు బలిగొనడంతో పాటు భారీ నష్టాన్ని కలిగించిన ఈ ఘోరమైన ఘటనకు దాదాపు ఏడు నెలల తర్వాత పరిష్కారం లభించింది. మేము ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నాం. గ్రేస్ ఓషన్ ప్రైవేట్ లిమిటెడ్, సినర్జీ మెరైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా 101.1 మిలియన్ డాలర్లు (రూ. 840 కోట్లు) చెల్లించేందుకు అంగీకరించాయని న్యాయశాఖ అధికారి బెంజమిన్ మిజర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇదిలాఉండగా.. ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన పునర్నిర్మాణానికి సంబంధించిన నష్టపరిహారాన్ని ఈ ఒప్పందంలో చేర్చలేదని న్యాయశాఖ వెల్లడించింది. ఇది మేరీల్యాండ్ రాష్ట్రానికి చెందిన ప్రత్యేక దావా అంశమని పేర్కొంది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఆరుగురు కార్మికుల కుటుంబాలు దాఖలు చేసిన పిటిషన్లపై వాదనలు కొనసాగుతున్నట్లు తెలిపింది. నౌక ఢీకొనడంతో పటాప్‌స్కో నదిపై ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన కుప్పకూలిన విషయం తెలిసిందే. అమెరికా కాలమానం ప్రకారం.. మార్చి 25న అర్ధరాత్రి దాటాక జరిగిన ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. ఆ సమయంలో నౌకలో భారత సిబ్బంది సైతం ఉన్నారు. అయితే, ప్రమాదానికి ముందే వారు అధికారులను అప్రమత్తం చేయడంతో వంతెనపై రాకపోకలను నిలిపివేయ గలిగారు. దీంతో భారీస్థాయి ప్రాణనష్టం తప్పిందని అప్పట్లో అధికారులు వెల్లడించారు.

# దంతేరాస్ రోజు.. బంగారమే కొనాలని లేదు

## తమల పాకుల తోనూ లక్ష్మీదేవిని పూజించవచ్చు

**ముంబై,అక్టోబర్25(తెలంగాణ సమాజం):**

ధన్ తేరాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందరికీ ఈ పండుగ గురించి తెలుసు. ధంతేరాస్ రోజు ధన్వంతరీని పూజిస్తారు. ధన్వంతరీని పూజించడం వల్ల ఆర్థిక కష్టాలు, అనారోగ్య సమస్యలు దూరమవుతాయన్న నమ్మకం. ఈ ధంతేరాస్ నుంచే దీపావళి పండుగ ప్రారంభం అవుతుంది. ఈ ఏడాది అక్టోబర్ 29న ధంతేరాస్ వస్తుంది. ఈ రోజున చాలా మంది బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు.బంగారం, వెండి వస్తువులు, ఆభరణాలను కొనలేని వారు కూడా ఉంటారు. అలాంటి వారు ఇప్పుడు చెప్పే వాటిని కొన్నా చాలా మంచిదని, ఆర్థికంగా బలపడతారని పండితులు చెబుతారు. హిందూ సంప్రదాయం ప్రకారం ఇంట్లో ఎలాంటి శుభకార్యాలను తలపెట్టినా తమలపాకులను ఉపయోగిస్తూ ఉంటారు. తమల పాకులను లక్ష్మి దేవి స్వరూపంగా కూడా భావిస్తారు. ధంతేరస్ రోజున తమల పాకులు కొని లక్ష్మి దేవికి నైవేద్యంగా పెడితే.. ఆ జగన్మాత ఆశీస్సులు లభిస్తాయని అంటారు. ఆ తర్వాత రోజు వాటిని ఓ పవిత్ర నదిలో వదిలేయడం మంచిది. అలాగే కొత్తిమీర కొని ఇంటికి తీసుకొచ్చినా కూడా చాలా మంచిది. కొత్తి మీరను కూడా సంపదకు చిహ్నంగా భావిస్తారు. కాబట్టి ఈ రోజున కొత్తిమీరను కొంటే డబ్బుకు లోటు ఉండదు. పసుపు, కుంకుమలు అమ్మవారికి ప్రీతికరంగా భావిస్తారు. కాబట్టి ధంతేరాస్ రోజున పసుపు, కుంకుమ కొని ఇంటికి తీసుకురావచ్చు. దీని వలన స్త్రీలకు వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది. అదృష్టాన్ని కూడా తెచ్చిపెడుతుంది. ధంతేరస్ రోజున చీపుర్లు కొంటే చాలా మంచిది. ఎందుకంటే చీపురును లక్ష్మి దేవితో సమానంగా భావిస్తారు. ఆ రోజున చీపురు కొని ఇంటికి తీసుకొస్తే.. ఐశ్వర్యం, అదృష్టం కలిసి వస్తుందట. ఇంట్లో గొడవలు కూడా తగ్గుతాయి. పేదవారికి చీపుర్లు, చెప్పులు, గొడుగులు కొని ఇచ్చినా మంచిదే. ధంతేరాస్ రోజు ఉప్పు కొన్నా చాలా మంచిది. ఉప్పును కూడా ఎంతో పవిత్రంగా చూస్తారు. ఉప్పును లక్ష్మి దేవిగా భావిస్తారు. కాబట్టి ఈ రోజున ఉప్పును కొని ఇంటికి తీసుకొచ్చినా మంచిదే. బంగారం,వెండి ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ వాటిని కొనాలన్న నిబంధన ఏదీ లేదని కూడా అంటున్నారు. వ్యాపార ప్రకటనల మోజులో పడి ఇల్లు గుల్ల చేసుకోవద్దని హెచ్చరిస్తున్నారు.



# నరేంద్రమోదీతో జర్మన్ ఛాన్స్‌లర్ ఒలాఫ్ స్కోల్జ్ సమావేశం

## పలు అంశాలపై సుదీర్ఘ చర్చ

**న్యూఢిల్లీ (తెలంగాణ సమాజం) 25:**



భారత ప్రధాని నరేంద్రమోదీతో జర్మన్ ఛాన్స్‌లర్ ఒలాఫ్ స్కోల్జ్ సమావేశమయ్యారు. పలు అంశాలపై చర్చించేందుకు గాను శు క్రవారం వీరిద్దరూ సమావేశమయ్యారు. ఇందులో భాగంగానే ఇరు దేశాల మధ్య పలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా రక్షణ, వాణిజ్యం, స్వచ్ఛ ఇంధన రంగాలపై ఇరువురు నేతలు విస్తృత స్థాయిలో చర్చలు జరపున్నట్లు తెలుస్తోంది. 18వ ఆసియా పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్‌లో పాల్గొనేందుకు జర్మనీ ఛాన్స్‌లర్ గురువారం భారత్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. మూడు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీకి వచ్చారు. గురువారం అర్ధరాత్రి వచ్చిన ఛాన్సలర్‌ను రాష్ట్ర హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిత్యానంద రాయ్ కలుసుకున్నారు. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు స్కోల్జ్ అక్టోబర్ 24 నుంచి 26 వరకు భారత్‌లో అధికారికంగా పర్యటిస్తారని ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. మెరుగైన భద్రత, రక్షణ సహకారంతో పాటు ఆర్థిక సహకారం.. స్థిరమైన అభివృద్ధి భాగస్వామ్యంపై ఇరువురు నేతలు చర్చించనున్నారని తెలుస్తోంది. అదే విధంగా శుక్రవారం ఢిల్లీలో జరగనున్న 18వ ఆసియా పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్ సమ్మిట్‌లో ఇరువురు నేతలు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో జర్మనీతో పాటు ఇతర దేశాలకు చెందిన వ్యాపారులు, అధికారులు, రాజకీయ ప్రతినిధులు పాల్గొననున్నారు. అనంతరం జర్మీ ఛాన్స్‌లర్ గోవాకు వెళ్లనున్నారు. భారత్, జర్మనీలు 2000 నుంచి వ్యూహాత్మక భాగస్వామ్యం కలిగిఉన్నట్లు భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

# దగ్గర పడుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు

## కమలా గెలిస్తే చైనా ఆడేసుకుంటుందున్న ట్రంప్

**వాషింగ్టన్,అక్టోబర్25 (తెలంగాణ సమాజం):**



అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్నవేళ అధ్యక్ష అభ్యర్థుల ప్రచారం మరింత జోరందుకుంది. ఓటర్లను ఆకట్టుకోవడం కోసం హామీలతో పాటు పరస్పర విమర్శలతో ప్రచారం అంతకంతకూ వేడెక్కుతోంది. తాజాగా అగ్రరాజ్య ఉపాధ్యక్షురాలు, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ పై రిపబ్లికన్ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యక్తిగత విమర్శలకు దిగారు. ఆమె అధికారంలోకి వస్తే చైనా ఆడేసుకుంటుందని ఎద్దేవా చేశారు. ప్రచారంలో భాగంగా ట్రంప్ ఓ రేడియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా హోస్ట్ మాట్లాడుతూ.. ఒకవేళ కమలాహారిస్ విజయం సాధిస్తే ఆమె చైనా అధినేత షీ జిన్‌పింగ్‌తో చర్చలు జరపాల్సి ఉంటుంది. అప్పుడు ఆమెతో జిన్‌పింగ్ ఎలా వ్యవహరిస్తారని ట్రంప్‌ను ప్రశ్నించారు. దీనికి మాజీ అధ్యక్షుడు బదులిస్తూ.. 'ఓ చిన్న పిల్ల మాదిరిగా ఆమెను చూస్తారని అంటూ వ్యాఖ్యానించారు. ఆమెను చిన్న పిల్లను చేసి చాక్లెట్లను లాగేసినట్లు మనదంతా దోచుకుంటారు. ఏం జరుగుతుందో కూడా ఆమెకు అర్థం కాదు. చెస్‌ను అప్పుడే మొదలుపెట్టిన ఆటగాడితో గ్రాండ్ మాస్టర్ ఆడితే ఎలా ఉంటుందో.. వారిద్దరి చర్చలు కూడా అలాగే ఉంటాయని అంటూ ట్రంప్ ఎద్దేవా చేశారు. ఆమెకు మరో నాలుగేళ్లు అధికారమిస్తే ప్రజల జేబులన్నీ ఖాళీ చేస్తారంటూ దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో ట్రంప్, హారిస్ మధ్య ఉత్కంఠ పోరు ఉండనున్నట్లు పోల్ సర్వేలు అంచనా వేస్తున్నాయి. ఈ సర్వేల్లో మొన్నటివరకు హారిస్ ఆధిక్యంలో ఉండగా.. తాజాగా ట్రంప్ కాస్త ముందంజలోకి వచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ నిర్వహించిన సర్వేలో ట్రంప్‌నకు 47శాతం మద్దతు రాగా.. హారిస్‌కు 45శాతం ఓట్లు పోలయ్యాయి. ఇక, సీఎన్‌బీసీ ఆల్ అమెరికన్ ఎకనమిక్ సర్వేలోనూ ట్రంప్ .. హారిస్ కంటే రెండు పాయింట్ల ఆధిక్యంలో ఉన్నారు. అటు స్వింగ్ రాష్ట్రాల్లోనూ ట్రంప్, హారిస్ మధ్య పోరు పోటాపోటీగా ఉండనున్నట్లు సర్వేలు అంచనా వేస్తున్నాయి.

# వాయి కాలుష్యంపై కేంద్రం కీలక సూచనలు

**న్యూఢిల్లీ (తెలంగాణ సమాజం) అక్టోబర్ 25 :**




దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగలబెట్టడానికి తోడు.. పొగ మంచు రాజధాని ప్రాంతాన్ని కమ్మేయడంతో రోజురోజుకూ కాలుష్యం పెరిగిపోతోంది. రాజధానిలో మాత్రమే కాకుండా దేశంలోని పలు ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. శీతాకాలం, పండుగలు సమీపిస్తుండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఈ మేరకు వివిధ రాష్ట్రాల్లోని వైద్య ఆరోగ్య శాఖలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పలు హెచ్చరికలు జారీ చేసింది. వాయు కాలుష్యం తీవ్రతరం అవుతోందని.. ఇది అనారోగ్య పరిస్థితులకు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. బహిరంగ ప్రదేశాల్లో వాకింగ్‌కు వెళ్లడం, ఆటలు ఆడటం వంటి వాటికి ప్రజలు దూరంగా ఉండాలని తెలిపింది. ముఖ్యంగా గర్భిణి స్త్రీలు, పిల్లలు, వృద్ధులు, ట్రాఫిక్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అంతేకాకుండా పంట వ్యర్థాలను తగలపెట్టడం, పండగ సమయంలో బాణాసంచా కాల్చడం వంటివి తగ్గిచడం అతిముఖ్యమైన చర్యలుగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రభుత్వ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు గాలి నాణ్యతను పర్యవేక్షించాలని సూచించింది. శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు కాలుష్యానికి దూరంగా ఉండాలని.. అలాంటివారు బహిరంగ ప్రదేశాల్లో తిరగడం తగ్గించాలని పేర్కొంది. 'వాతావరణ మార్పు మానవులపై ప్రభావం' జాతీయ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది.

# ఈనెల 28న వరంగల్ క్రాస్ రోడ్ లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్న కాంగ్రెస్ కార్యకర్తలు

పొంగులేటిశీనన్నజన్మదినసందర్భంగాఈ ఏర్పాటుకాంగ్రెస్ పార్టీపాలేరు యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహణవివరాలు వెల్లడించిననియోజకవర్గ ఉపాధ్యక్షుడు సురేష్ నాయక్

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 25**

ఖమ్మం మన ప్రియతమ నాయకులు.ఉమ్మడి ఖమ్మంజిల్లా పేదల పాలిటి పెన్నిధి.బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి.తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 28న సోమవారం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పిలుపు మేరకు ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్ తెలిపారు. ఉదయం 10 గంటలకు కేక్ కట్టింగ్ అనంతరం శిబిరం ప్రారంభం అవుతుందన్నారు. ముఖ్యఅతిథిగా తుంబూరు దయాకర్ రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి శీనన్న అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని సురేష్ నాయక్ కోరారు.





# ఉచిత సిలిండర్‌కు 29 నుంచి బుకింగ్స్

## పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి, (తెలంగాణ సమాజం) అక్టోబర్ 25:**

ఏపీ ప్రభుత్వం దీపావళి కానుకగా ప్రకటించిన ఉచిత సిలిండర్ పథకానికి ఈనెల 29 నుంచి బుకింగ్స్ చేసుకోవచ్చని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఈనెల 30న సీఎం చేతుల మీదుగా తొలి సిలిండర్ఇప్పిస్తామని పేర్కొన్నారు. గ్యాస్ కనెక్షన్‌కు అర్హత కలిగిన ఎల్పీజీ కనెక్షన్, తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు ఉండాలని సూచించారు.



# మొదటి సినిమానే ఓ సెన్సేషన్

## రెండు సినిమాలతో ఉన్నదంతా పోగొట్టుకున్నాడు



బాలీవుడ్ ఇండస్ట్రీలోని టాప్ సెలబ్రెటీలలో కపిల్ శర్మ ఒగకరు. కపిల్ శర్మ టీవీ పరిశ్రమలో అత్యంత ప్రజాదరణ పొందిన షో. గత దశాబ్దానికి పైగా టీవీలో కామెడీ షోను హోస్ట్ చేస్తూ జనాలకు దగ్గరయ్యాడు కపిల్ శర్మ. అంతకుముందు అతడు స్టాండమ్ కమెడియన్. ప్రస్తుతం ఈ టాక్ షో ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం అవుతుంది. కపిల్ శర్మ టీవీ పరిశ్రమలో అత్యధిక పారితోషికం తీసుకునే నటుడిగా కూడా పేరు పొందాడు. బుల్లితెర ద్వారా వందల కోట్లు సంపాదించిన కపిల్ శర్మ సినిమాల్లోకి వెళ్లి మొత్తం పోగొట్టుకున్నాడట. 'ఫీల్ ఇట్ ఇన్ యువర్ సోల్' పేరుతో యూట్యూబ్ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న కపిల్ శర్మ.. స్వద తన జీవితంలో జరిగిన చేదు సంఘటనల గురించి అనేక విషయాలను పంచుకున్నాడు. అలాగే తన జీవితంలో వచ్చిన పాత రోజులను గుర్తు చేసుకున్నారు. "నేను కేవలం 1200 రూపాయలు జేబులో పెట్టుకుని ముంబైకి వచ్చాను. చాలా రోజులు నేను ఒక్క పూట కూడా తినడానికి ఇబ్బంది పడ్డాను. ఆ తర్వాత కపిల్ శర్మ షో ద్వారా సక్సెస్ అయ్యాను. అప్పుడు నా దగ్గర చాలా డబ్బు ఉంది, ఇంత డబ్బు ఉంటే నేను సినిమా నిర్మాతగా మారొచ్చు అని భావించి రెండు సినిమాలు చేశాను. కానీ డబ్బుంటే నిర్మాత కాలేరని ఆ తర్వాత అర్థమైంది. నిర్మాతగా మారాలంటే భిన్నమైన ఆలోచన, ఫ్యాషన్, నాలెడ్జ్ ఉండాలని అర్థమైంది. నా దగ్గర ఉన్న డబ్బు మొత్తం పెట్టి సినిమా చేశాను. కానీ ఆ సినిమాలు సక్సెస్ కాలేదు. దీంతో నా దగ్గరున్న డబ్బు మొత్తం పోయింది. నా బ్యాంక్ అకౌంట్ జీరో అయ్యింది. నేను సంపాదించిన డబ్బంతా పోగొట్టుకున్నాను. దీంతో డిప్రెషన్‌లోకి వెళ్లిపోయాను. ఆ తర్వాత నా ఆరోగ్యం పూర్తిగా పాడైపోయింది. నా కష్ట సమయంలో నా భార్య గిన్నీ నాకు చాలా సహాయం చేసింది. డబ్బు పోవడంతో పాటు మరికొన్ని విషయాలు కూడా నన్ను డిప్రెషన్‌కు గురి చేశాయి. జరిగినదంతా మంచి కోసమే, నేను దాని నుండి గొప్ప పాఠాలు నేర్చుకున్నాను. ఇప్పుడు మళ్లీ సరైన దారిలోకి వచ్చాను" అని చెప్పుకొచ్చారు. టీవీ ప్రపంచంలోని ప్రముఖ తార రూపాలి గంగూలీని కపిల్ శర్మ అధిగమించి అత్యంత ధనిక టీవీ స్టార్‌గా అవతరించాడు. ఆయన ఆస్తి విలువ 300 కోట్లకు పైగానే ఉంది. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో' ప్రసారమవుతోంది.

## 15 ఏళ్లకే హీరోయిన్ ఎంట్రీ



సినీరంగులప్రపంచంలోకి బాలనటిగా అడుగుపెట్టి ఆ తర్వాత టాప్ హీరోయిన్ గా ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. హిందీలో అనేక చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా మెరిసిన ఈ బ్యూటీ.. ఆ తర్వాత కథానాయికగా తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇంకేముంది తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ మంచి పాపులారిటిని సంపాదించుకుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆ హీరోయిన్ చాలా స్పెషల్.. చైల్డ్ ఆర్టిస్టుగా తన నటనతో ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఆ తర్వాత కథానాయికగా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అందం, అభినయంతో తొలి సినిమాతోనే బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ అయ్యింది. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. కానీ ఆ తర్వాత మాత్రం ఈ బ్యూటీకి సరైన బ్రేక్ రాలేదు. దీంతో తెలుగులో ఆఫర్స్ తగ్గిపోయాయి. 15 ఏళ్లకే చిత్ర పరిశ్రమలో హీరోయిన్‌గా మెరిసిన ఆ తార ఎవరో తెలుసా.. తనే హన్సిక మోత్వాని. అల్లు అర్జున్ నటించిన దేశ ముదురు సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో ఒక్కసారిగా హన్సిక పేరు మారుమోగింది. ఆ తర్వాత బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంది. స్టార్ స్టేటస్ రాకపోయినా జనం గుండెల్లో స్థానం సంపాదించుకుంది హన్సిక. ఆమె నటనకు టాలీవుడ్ ప్రేక్షకులు ఫిదా అయ్యారు. టాలీవుడ్, కోలీవుడ్‌లో ఓ వెలుగు వెలిగిన ఈ ముద్దుగుమ్మ పలు హిట్ చిత్రాల్లో నటించింది. కానీ కొన్నాళ్లుగా ఈ బ్యూటీకి తెలుగులో ఆఫర్స్ రాలేదు. దీంతో కేవలం ఓటీటీలో పలు వెబ్ సిరీస్ చేస్తూ బిజీగా ఉంటుంది. కెరీర్ మధ్యలోనే తన స్నేహితుడి సోహైల్ ఖతురియాను వివాహం చేసుకుంది. పెళ్లి తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్న హన్సిక..సొంతంగా యూట్యూబ్ ఛానెల్ కూడా స్టార్ట్ చేసింది.. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు తాజా ఫోటోలను, అభిమానులతో పంచుకుంటుంది. మె షేర్ చేసిన కొన్ని ఫోటోలు వైరల్ అవుతున్నాయి. పెళ్లి తర్వాత హన్సిక తన లుక్‌ను పూర్తిగా మార్చుకుని మరింత అందంగా మారింది. గతంలో హన్సిక గురించి అనేక విమర్శలు వచ్చాయి. హన్సిక హార్మోజ్ ఇంజక్షన్ వేసుకుందని జోరుగా వార్తలు వచ్చాయి. కానీ వాటిపై క్లారిటీ ఇచ్చింది. నాపై వచ్చిన ఆరోపణలు నన్ను చాలా బాధించాయని హన్సిక తెలిపింది.



## మాఫియా గురించి చెప్పుకొచ్చింది

### తన ఇమేజ్‌ను పెంచుకోవడానికి పీఆర్ ఏజెన్సీ ఆఫర్‌ను తిరస్కరించిందట సాయిపల్లవి.

ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. బాలీవుడ్‌కి చెందిన ఓ వ్యక్తి ప్రొఫెషనల్‌గా నా ఇమేజ్‌ను మరింత పెంచుకునేందుకు ఏజెన్సీ అవసరమా..? అని అడిగాడు. అలా చేస్తే నేను లైమ్‌లైట్‌లో ఉంటా. అందరూ నా గురించి మాట్లాడతారని అతడు చెప్పాడు. నేను మాత్రం వద్దని చెప్పాను. ఎందుకంటే పీఆర్ ఏమీ ఇవ్వదు. అంతేకాదు పీఆర్ నా విలువను పెంచదు. నా గురించి తరచూ మాట్లాడితే జనాలకు విసుగు వస్తుంది. నేను ఖాళీ పబ్లిసిటీ కంటే నిజమైన అనుబంధానికి ఎక్కువ విలువ ఇస్తానని చెప్పుకొచ్చింది సాయిపల్లవి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. సాయిపల్లవి మరోవైపు నాగచైతన్య హీరోగా నటిస్తోన్న తండేల్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇందులో శ్రీకాకుళం అమ్మాయి సత్యగా కనిపించనుంది. హిందీలో రామాయణతోపాటు టైటిల్ ఫిక్స్ కాని మరో సినిమా కూడా చేస్తోంది.

## జానీ మాస్టర్ పోస్టు వైరల్.. అందరికీ థ్యాంక్స్



అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొన్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు బెయిల్ మంజూరైంది. తెలంగాణ హైకోర్టు.. జానీ మాస్టర్‌కు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. నెల రోజుల క్రితం నార్సింగి పోలీసులు జానీ మాస్టర్‌ను అరెస్ట్ చేయగా రెండు వారాలుగా చంచల్‌గూడ జైల్లో ఉన్నారు. అయితే రిలీజైన తర్వాత జానీ మాస్టర్ సోషల్ మీడియా వేదికగా తనని ట్రెండింగ్ లో ఉంచినందుకు థ్యాంక్స్ అంటూ పోస్ట్ పెట్టారు. దీంతో ఆ పోస్ట్ వైరల్ అయ్యింది. ఇంతకీ ఆ పోస్ట్ లో ఏమున్నదంటే.. జానీ మాస్టర్.. కార్తీక్ ఆర్యన్ నటించిన హిందీ మూవీ భూల్ భులయ్యా 3కి కొరియోగ్రఫీ అందించారు. ప్రస్తుతం ఆ సినిమాలోని టైటిల్ ట్రాక్ హరే రామ్ హరే రామ్ ట్రెండ్ అవుతోంది. దీంతో జానీ మాస్టర్ ఆ పోస్ట్‌ని షేర్ చేస్తూ.. ట్రెండింగ్‌లో ఉంచినందుకు థ్యాంక్స్ అంటూ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ వైరల్ కావడంతో.. కొందరు జానీ మాస్టర్‌కి మద్దతు తెలుపుతుండగా మరికొందరు విమర్శిస్తున్నారు.